అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 203 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 20 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# దటీజ్ రేవంత్ రెడ్డి...
# నిన్న వారితో నేడు వీరితో !



**అక్షరవిజేత,తెలంగాణ :** తెలంగాణా కాంగ్రెస్ సీఎం ని చూస్తే ఒక సామెత గుర్తుకు వస్తుంది పొట్టి వారు గట్టి వారు అని. ఈ దేశాన్ని ఒకనాడు ఏలిన లాల్ బహదూర్ శాస్త్రి గారు కూడా పొట్టివారే. కానీ బహు గట్టి వారు పాలనలో దిట్ట అయిన వారు. అందుకే దేశాన్ని పదిహేడేళ్ల పాటు నిరాటంకంగా పాలించిన తొలి ప్రధాని పండిట్ నెహ్రూ 1964 మే 27న మరణించాక ఆయన వదిలేసిన విశాలమైన కుర్చీని ఎవరు భర్తీ చేస్తారు అన్న ధర్మ సందేహం వచ్చింది. ఆ సమయంలో ఆజానుబాహులు ఎంత మంది ఉన్నా మహా పొడగిరులూ గడసరిలూ మరేంతో మంది ఉన్నా ఆ కుర్చీకి మాత్రం ఆనలేదు, అసలు వారు చాలలేదు. అలా లాల్ బహదూర్ శాస్త్రి నెహ్రూ వదిలి వెళ్ళిన ప్రధాని కుర్చీని అధిరోహించి 1966 జనవరి తొలి వారం దాకా అద్భుతమైన పాలన అందించారు. ఇంతకీ చెప్పేది రేవంత్ రెడ్డి గురించి కాబట్టి ఆయన మీదనే చెప్పుకుంటూ వెళ్తే రేవంత్ రెడ్డిలో ఉన్నది లౌక్యం. లేనిది అహం. ఆయనకు తెలిసినది రాజకీయం నేర్చినది చాతుర్యం. నిండుగా ఉన్నవి పదునైన వ్యూహాలు. అందుకే కాంగ్రెస్ వంటి మహా సముద్రాన్ని ఆయన ఈదేస్తున్నారు. కాంగ్రెస్ లో పుట్టి పెరిగిన మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కోట్ల విజయభాస్కరరెడ్డి వంటి వారు ఇంకా వెనక్కి వెళ్తే ఎంతో మంది ఉద్ధండులు సైతం కాంగ్రెస్ లో సీఎంలుగా చేసి అసమ్మతిని ఎదుర్కొన్నారు. పాలన ఒక వైపు చూసుకుంటూ మరో వైపు వర్గ పోరుతోనూ పోరాటం చేసేవారు. మరి అదేమి మంత్రం వేశారో కానీ రేవంత్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ లో బాగానే కుదురుకున్నారు. ఆయన కాంగ్రెస్ లో చేరి నిండా పదేళ్ళు కాలేదు. కానీ అచ్చమైన ఖద్దరు మనిషి అయిపోయారు. ఆయన కాంగ్రెస్ జెండాతో వీడని బంధం అయిపోయాడు. ఇక ఏ రోటి కాడ ఆ పాట పాట పాడాలి. ఏ గూటి కాడ ఆ పలుకే వల్లించాలి. మరి అన్ని తెలిసిన రేవంత్ రెడ్డికి ఇది కూడా తెలియదు అనుకుంటే ఎలా. ఒక వేళ ఎవరికైనా డౌట్లు ఉంటే ఆయన వ్యవహార శైలిని చూస్తే అర్థం అయిపోతుంది. ఆయన గత నెలలో కమ్మ వారు మహా సభకు హాజరై కమ్మలు అమ్మ వంటి వారు అనేశారు. వారికి సాటీ పోటీలేదని మొత్తం కమ్మ కుల పెద్దలను కీర్తించారు. సీన్ కట్ చేస్తే నేడు రాజుల సమావేశానికి వెళ్ళారు. రాజుల కీర్తి బావుటాను అక్కడ ఎగరేశారు. వారికి పోటీ లేదని కూడా అన్నారు. ఇదంతా రేవంత్ రెడ్డిని విమర్శించడానికి కాదు. పాలించే వారు అలాగే ఉండాలి. వారికి అన్ని కులాలూ మతాలు సమానం. అయితే వారు ఎక్కడికి వెళ్ళినా అందరినీ తన బిడ్డలు అన్నట్లుగానే చెప్పాలి. తల్లి తన బిడ్డలు అందరూ గొప్పవారే అంటున్నారు. వారిలోని గొప్పతనాన్నే పదే పదే చెబుతుంది. రేవంత్ రెడ్డి కూడా అచ్చం అలాగే చేస్తున్నారు. అందుకే ఆయనే తెలంగాణాకు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న అమ్మ లాంటి వారు. అందుకే ఆయన ఏలికగా దండం పట్టుకున్న మహారాజు లాంటి వారు. మంచి మాటకారి, ఎక్కడ ఏది ఔచిత్యమే తెలిసిన నాయకుడు అయిన రేవంత్ రెడ్డి విజయానికి సూత్రం ఏంటి అని ఎవరూ వెర్రిగా అడగకూడదు, ఆయనను చూసి తెలుసుకుంటే చాలు. అందులో ఏ కొంచెం అలవరచుకున్నా వారూ జీవితంలో సాధించినట్లే. ఎందుకంటే దటీజ్ రేవంత్ రెడ్డి కాబట్టి.

## అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి

-శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించిన డిఆర్ఓ సంగీత.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను డీఆర్ఓ సంగీత స్వీకరించారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (07) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు ,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## మీరు మాకు రక్ష...
## మేము మీకు రక్ష...

-పీవీఆర్ న్యూట్రిషన్ సెంటర్లో అట్టహాసంగా రాఖీ పండుగ వేడుకలు.

-రాఖీలు కట్టి మిఠాయిలు పంచుకున్న పీవీఆర్ కుటుంబ సభ్యులు.



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** మీరు మాకు రక్ష...మేము మీకు రక్ష...మనం అందరం కలిసి మంచి ఆరోగ్య సమాజానికి నాంది అనే సందేశాన్ని ఇస్తున్నారు పీవీఆర్ న్యూట్రిషన్ దంపతులు..పట్టణంలో సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకొని పీవీఆర్ న్యూట్రిషన్ సెంటర్ లో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ముందుగా పీవీఆర్ దంపతులైన ప్రమిలా రాజ్ సెంటర్ కు వచ్చిన అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.వారితో పాటు చిన్నారులు,మహిళలు కూడా రాఖీలు కట్టి స్వీట్స్ పంచి,రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,మీరు మాకు రక్ష..మేము మీకు రక్షగా ఉండి,మనం అందరం కలిసి మంచి ఆరోగ్యానికి ప్రతి ఒక్కరం ఆదర్శంగా మారాలని సూచిం చారు. అంతేకాకుండా ఆడపడుచులకు అండగా, రక్షణగా ఉండాలని అన్న తమ్ములను కోరారు.ఈ రాఖీ వేడుకలలో శ్రీలత,మంగమ్మ, సుగుణమ్మ, యాదయ్య ,అంజయ్య,మల్లేష్,బాల్ రాజ్,బాలు, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు...

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి

-ప్రమాదాలకు నిలయంగా సినిమా హాల్ సెంటర్.

-రింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్న స్థానికులు



**అక్షర విజేత బోనకల్ :** లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మాచినేనిపాలెం గ్రామానికి చెందిన నల్లజాల పుల్లయ్య (70) సోమవారం ఉదయం 8 గంటల సమయంలో తనకున్న కంటి సమస్య చూపించుకోవడం కోసం తన స్వగ్రామం మాచినేనిపాలెం నుండి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఖమ్మం బయలుదేరాడు. బోనకల్ గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్దకు వచ్చిన సమయంలో రోడ్డు దాటుతుండగా వైరా నుండి జగ్గయ్యపేట కు వైపుకు వెళ్లే లారీ టీవీఎస్ ఎక్సెల్ ను బలంగా ఢీకొట్టడంతో ఎక్సెల్ మీద ఉన్న పుల్లయ్య తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టీవీఎస్ ఎక్సెల్ లారీ ముందు చక్రంలో ఇరుక్కుని మంటలు చెలరేగాయి. స్థానికుల అప్రమత్తతో మంటలు లారీకి అంటు కోకుండా కాపాడారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సినిమా హాల్ సెంటర్ కూడలి వద్ద రింగ్ ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు వెంటనే స్పందించి అక్కడ రింగు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇంటి నిర్మాణంలో పాముల కలకలం

-స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టివేత



**అక్షర విజేత, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో కురువ నాగన్న ఇంటి నిర్మాణం కొరకు ఏర్పాటు చేసుకున్న రాళ్ళకుప్పలో రెండు పాములను గుర్తించిన కురువ రవీందర్ భయాందోళనకు గురై వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న కృష్ణ సాగర్ కి ఫోన్ ద్వారా ఇంటి పక్కన జెర్రీపోతు నాగుపాములు కొట్లాడుతున్నాయని సమాచారం ఇచ్చారు. కృష్ణసాగర్ హుటాహుటిన కంచిరావుపల్లి కురువ నాగన్న ఇంటికి చేరుకొని రాళ్ల కుప్పలో ఉన్న పాములను జెసిబి సహాయముతో పెకిలించి మూడు జెర్రిపోతు పాములను పట్టుకున్నాడు.కృష్ణ సాగర్ మాట్లాడుతూ రవీందరు నాగుపాము జరిపోతుందని కొట్లాడుతున్నాయని చెప్పగా కాదు రెండు జెర్రిపోతులు లేదా రెండు నాగు పాములు మాత్రమే ఉంటాయని నాగుపాము జాతులు వేరూ,జెర్రిపోతు పాముల జాతులు వేరు అని,సంతాన ఉత్పత్తి చేసుకున్న సమయంలో వాటిని మీరు గుర్తించి నాగుపాము,జెర్రీ పోతని భావించారని తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణసాగర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామ ప్రజలకు డయల్ 100,దొంగతనాల పైన జాగ్రత్తలు,గంజాయి,ట్రాఫిక్ రూల్స్, వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు వాడకం,హెల్మెంట్ , మూఢనమ్మకాలను పారదోలే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్నేక్ సొసైటీ సభ్యుడు అవినాష్ ,గ్రామస్తులు సత్యనారాయణ గౌడ్, రవీందర్,నాగరాజు,బానుచందర్, భరత్,మహేష్, రాముడు,కథల్,వెంకటేష్,అల్లన్న గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్



అక్షర విజేత మరిపెడ:- రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా
మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ. దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే అపూర్వంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటు న్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పెద్ద చరిత్రనే ఉంది. ఈ పండుగను జరుపుకునే ఆచారం వెనుక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కుమార్తె అయినా మానుకోట జిల్లా మాజీ ఎంపీ కవిత తన అన్న రవిచంద్ర కు తమ్ముడికి రాఖీ కట్టి రాఖీ అన్న చెల్లెల అక్క తమ్ముళ్ల అనుబంధానికి రక్షా బంధన్ రాఖీ పండుగ ఎంతో ప్రాముఖ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగ జరుపుకుంటారని వారన్నారు.

## జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి కి

# రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు

అక్షర విజేత సిద్దిపేట : రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం బాలసదనం చిన్నారులతో సందడిగా మారింది. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలసదనం బాలికలు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కి రాఖీలు కట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ప్రతి ఒక చిన్నారి రాఖీ కట్టగా జిల్లా కలెక్టర్ చాలా సంతోషించి ప్రతి ఒక చిన్నారికి స్వయంగా స్వీట్స్ తినిపించి అక్షింతలు వేసి ఎల్లప్పుడూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. వారితో కాసేపు సంభాషించి ఎలా చదువుకుంటున్నారు అని, రాఖీ పండుగ కార్యక్రమం లో ఏం కావాలని ఆప్యాయంగా పిల్లలను అడగగా ఐస్ క్రీమ్స్ కావాలని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ పిల్లలందరిని షాప్స్ కి తీసుకు వెళ్ళి వారికి నచ్చిన దుస్తులను తీసుకోవాలని, స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ పార్లర్లలో వారికి నచ్చిన ఐస్ క్రీమ్స్, స్వీట్స్ కొనివ్వాలని అందుకు అవసరమైన డబ్బులను నేను వ్యక్తిగతంగా ఇస్తానని జిల్లా సంక్షేమ అధికారి శారదకు సూచించారు. బాలసదనం విద్యార్థుల జీవితాలు



ఎల్లప్పుడూ ఆనందం, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డికి, గ్రీవెన్స్ లో వివిధ శాఖల అధికారులకు చిన్నారులు రాఖీలు కట్టారు.

# నిస్వార్థ సేవకు నిలువెత్తు ప్రతిరూపం కొండా సురేఖమ్మ

**-ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవురాలు..పేదల పక్షపాతి కొండా సురేఖమ్మ**

**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**-మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా కొండా సురేఖమ్మ జన్మదిన వేడుకలు**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: నిస్వార్థ సేవకు నిలువెత్తు ప్రతిరూపం..పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించి..వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే నిండు మనసున్న మహారాణి..వీరత్వంలో ఝాన్సీ రాణి..ధీరత్వంలో ఓరుగల్లు రుద్రమదేవి..గుణంలో సీతాదేవి..రూపంలో పార్వతీ దేవి..ఓర్పులో భూమాత..ఓరుగల్లు ముద్దుబిడ్డ..వంచనగిరి ఆడబిడ్డ.. ఆపద వస్తే అండగా ఉండే ఆపద్బాంధవురాలు..పేద ప్రజల పక్షపాతి..బహుజన నాయకురాలు అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమ్మ జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, కొండ యువసేన మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ సామూహిక దేవాలయంలో వేముల సునీత-మహేందర్ గౌడ్ దంపతులు కొండా సురేఖమ్మ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కలిగిన కొండా సురేఖమ్మ..నమ్ముకున్న అభిమానుల కోసం ఎంతటి వారినైనా ఎదిరించే వీరత్వం కలిగిన ధీరవనితని కొనియాడారు. పదవుల కోసం కాకుండా..ప్రజాసేవలో నిమగ్నమయ్యే కొండా దంపతులు నమ్ముకున్న వారి కోసం పదవులను సైతం తృణప్రాయంగా వదిలిపెట్టి, మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా..మంత్రి పదవికి రాజీనామా చేసిన దమ్మున్న నాయకురాలు కొండా సురేఖమ్మన్నారు. నమ్ముకున్న వారి కష్టాలను తీర్చేందుకు..వారు ఎన్నో కష్టాలను అనుభవించారన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప ఎలాంటి స్వార్థం లేని..నిస్వార్థ సేవకురాలు కొండా సురేఖమ్మని, ఇలాంటి అరుదైన నాయకురాలు నేటి తరంలో ప్రపంచంలో ఎక్కడ కనుచూపు మేరలో దొరకరన్నారు. అందుకే కొండా సురేఖ-మురళీధర్ రావులది భిన్నమైన నాయకత్వమని, పార్టీలు కాదు ముఖ్యం..ప్రజాసేవ చేయడమే తన కర్తవ్యం అని భావించే.. అరుదైన నాయకులు కొండా దంపతులన్నారు. అందుకే పార్టీలకతీతంగా ఆ ఇంటి గడపను తట్టే లక్షలాదిమంది సమస్యల పరిష్కారమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్టీలు ఏవైనా..ప్రజలంతా తన వారేనని నమ్మే కొండా దంపతులు..ఎలక్షన్ల వరకే పార్టీలు..ఆ తర్వాత అభివృద్ధి అనే ఎజెండాతోనే ముందుకు సాగుతారన్నారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతంకు చెందిన ఉక్కల్ లో తుమ్మ రాధ-చంద్రమౌళి దంపతులకు జన్మించిన ఈ కోహినూర్ వజ్రం.. భర్త కొండా మురళీ చల్లని నీడలో..ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని..ఆ దేవదేవుని ఆశీస్సులతో..ప్రజల నిండు దీవెనలతో నిండు నూరేళ్లు సుఖ, సంతోషాలతో జీవించాలని, మంత్రిగా ప్రజలకు ఉన్నతమైన సేవలను అందిస్తూ..రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా యువసేన నాయకులు చెక్క సుభాష్ గౌడ్, చెక్క రాజు, కొండా దంపతుల అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 185వ ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు



అక్షర విజేత మందమర్రి ఈరోజు మందమర్రి ఫోటో &వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫోటో భవన్ లో ఈరోజు 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు. ఘనంగా నిర్వహించారు ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు అయినటువంటి లూయిస్ డాగురె . చిత్ర పటానికి పూలమాలవేసి జండా వందనం కార్యక్రమం నిర్వహించారు బెల్లంపల్లి పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్. (సంధ్య ఫోటోస్టూడియో )వావిలాల రాజన్న ను ఆహ్వానించి ఆనాడు 1989 నుడి ఉమ్మడి తూర్పు ఆదిలాబాద్ జిల్లా ఫోటో గ్రాఫర్లని అందరిని ఒక్క తాటి మీదికి తెచ్చి చాలకృషి చేశారు రాజన్న కి చిరు సత్కారం చెయ్యడం జరిగింది.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబురాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో. రాష్ట్ర ఉపాధ్యక్షులు.వడ్లకొండ కానుకయ్య గౌడ్ పట్టణ.ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్. కోశాధికారి బద్రి సతీష్. ఉపాధ్యక్షులు. తాళ్లపల్లి రమేష్.నక్క పవన్. కార్యదర్శి.పగిడి రాజలింగు ప్రచార కార్యదర్శులు. కందుకూరి శ్రీకాంత్. బన్ని శివ.కేశవేణి. హరికృష్ణ కార్యనిర్వహణ కార్యదర్శులు . సల్లూరి.శంకర్. వంశీ. కామెర గణేష్ మాధురి వెంకటస్వామి కామెర మహేందర్. విక్టరీ అశోక్ వరుణ్ .జయ శెంకర్. మంచిర్యాల పట్టణ అధ్యక్షులు అసంపల్లి రాజబాబు . రవి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి అపరిష్కృతంగా ఉన్న సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజవానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. అర్జిదారుల నుండి స్వీకరించిన రెవిన్యూ సమస్యలపై నేరుగా తహసిల్దార్లతో మాట్లాడి అడిగి తెలుసు కున్నారు. రుణ మాఫీ పై వచ్చిన దరఖాస్తులను వ్యవసాయ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ముందుగా రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**-ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా శారీరక్ ప్రముఖ మనోజ్ కుమార్**



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని మెదక్ జిల్లా ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ మనోజ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. రక్షాబంధన్ విశిష్టత గురించి వివరించారు.. సామాజిక సమరసత . కుటుంబ ప్రబోధన్ పర్యావరణం .. స్వదేశీ.. పౌరుల హక్కులు తదితర అంశాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. పాఠశాల అధ్యక్షులు జాదగారి గంగాధర్.. ప్రధాన ఆచార్యులు వీరప్ప. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు. రవి వర్మ . సతీష్ గౌడ్, మధు. శైలేష్. శ్రీకాంత్. అధిక సంఖ్యలో స్వయంసేవకులు పాల్గొన్నారు.

# మండల ప్రభుత్వ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వైద్య సేవలు



అక్షర విజేత మందమర్రి మండలంలోని ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడానికి, మండల ప్రభుత్వ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వైద్య సేవలు.కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా, డాక్టర్ రమేష్ నేతృత్వంలో వైద్య బృందం ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించింది.విషజ్వరాల సంబంధిత ప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, ప్రాథమిక వైద్య సహాయం అందించడం, మరియు ప్రజలను ఆరోగ్య సమస్యల విషయంలో సలహాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలను చేపట్టారు.పర్యటన సమయంలో, ప్రత్యేకించి వృద్ధులు, మహిళలు, మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ, వారికి తగిన వైద్య సూచనలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ముఖ్యంగా,పట్టణ వైద్య కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బంది పడే వారికి ఈ సేవలు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఆరోగ్య సౌకర్యాలు అందించడం మా ప్రధాన లక్ష్యమని ఈ కార్యక్రమం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం మాకు గర్వంగా ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ రమేష్ మరియు వారి బృందాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.

# మాటలు రాని అమాయకురాలు ఆవేదన అడ్రస్ చెప్పలేనిస్థితిలో మహిళా

అక్షరవిజేత పెబ్బేరు ఈ ఫోటోలో ఉన్న ఆమె కు మాటలు రావుఅందాజా రెండు నెలల నుండి వనపర్తి సఖి సెంటర్లో ఉంటుంది. ఆమె పేరు మాత్రం ,సునీత అని రాయగలుగుతుందిఆమెకు తల్లి తండ్రి ఉన్నారని ఒక బాబు ఉన్నారని, ఈమెకు వికలాంగుల పెన్షన్ కూడా వస్తుందని సైగ ద్వారా తెలియజేస్తుంది. విపరీతమైన బాధతో ఏడుస్తుంది. కానీ అడ్రస్ చెప్పలేకపోతోంది. దయచేసి ఈమె అడ్రస్ తెలిసే వరకు ఫార్వర్డ్ చేయండి.ఈమె తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తినే కాబట్టి అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు గ్రూపులలో షేర్ చేయండి ప్లీజ్ ఈమె గురించి తెలిసిన వాళ్ళు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు 08545233441 8297131371




# చెట్టుకు రాఖీ కట్టిన మంజుల రాజనర్సు

అక్షర విజేత సిద్దిపేట రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తమ నివాసంలో ఉన్నటువంటి చెట్టుకు ఆవు పేడతో తయారు చేసిన రాఖీని కట్టి వృక్ష బంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. చెట్లు మానవ మనుగడకు అతి ముఖ్యమని, ప్రజలందరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజులకు మొక్కలు నాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# రక్షాబంధన్ ఆత్మీయ, ఆప్యాయతకు రక్షణ కవచం లాంటిది

**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: రక్షబందన్ అక్కాచెల్లెళ్ల-అన్నాదమ్ముల ఆత్మీయ, ఆప్యాయత బంధానికి రక్షణ కవచంలాంటిదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రపంచ మానవాళికి ఆయన రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్షాబంధన్ తరతరాలుగా భారతదేశ సంస్కృతులు, ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత, అనుబంధాలు, ప్రేమాను రాగాలు, వాత్సల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై..కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి, సాంప్రదాయం, ఆచార వ్యవహారాలు, ఉమ్మడి కుటుంబంలో భిన్నత్వంలో ఏకత్వం, ఐక్యత వారిని మంత్రముగ్ధుల్ని చేస్తున్నవని, మన భారతదేశ సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ..రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు, ఐకమత్యం పెంపొందించాలని, ప్రపంచ మానవాళికి భారతజాతి లౌకికత్వ పరిమళాలు గుబాలించాలని మహేందర్ గౌడ్ ఆకాంక్షించారు. అనంతరం మహేందర్ గౌడ్ నివాసంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మహేందర్ గౌడ్ కుమార్తె అమూల్య సోదరుడైన సాయి చరణ్ కు రాఖీ కట్టగా..మహేందర్ గౌడ్ సోదరీమణులు బుర్ర రమ, మామిండ్ల వినోద, బత్తిని హేమలత, పూజారి రాధిక లు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రాఖీ కట్టిన ఎస్సీ కాలనీ ఆడపడుచులు



అక్షర విజేత చిన్నంబావి వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ లోని ఆడపడుచులు రాఖీ పౌర్ణమి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి రాఖీలు కట్టడం జరిగింది. అమ్మాయిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ఆడపడుచులు మాట్లాడుతూ సమాజంలో ఆడపడుచులకు సమాన హక్కులు కల్పించాలని, ఆస్తిలో సమాన వాటా ఇవ్వాలని, వితంతు మహిళలు ఆలయ ప్రవేశం చేయొచ్చని, విద్య ఉద్యోగాల్లో మహిళలకు అవకాశం కల్పించాలని, అన్ని రంగాలలో అవకాశాలను కల్పిస్తూ స్త్రీ జాతి గర్వపడేలా, పురుషులతో సమానంగా, స్త్రీలు స్వేచ్ఛ జీవితాలను గడపాలని మహిళల పట్ల ఉన్నతమైన ముందస్తు ఆలోచన విధానంతో స్త్రీలను తోబుట్టువులుగా ఆలోచించి వారి శ్రేయస్సు కోసం భారత రాజ్యాంగంలో లిఖించి చెరగని ముద్ర వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మా పెద్దన్నయ్య అని అందుకే ప్రతి సంవత్సరం ఆడపడుచులందరూ మొదటి రాఖీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కట్టి తర్వాత మన తోబుట్టువులకు కట్టాలని అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ మహిళల కోసం చేసిన కృషికి అర్థం ఉంటుందని ఎస్సీ కాలనీ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ములకలపల్లి డబ్బా నరసింహ, బచ్చలకూర స్వామి, చారకొండ బాబు, మిద్దె కావలి స్వామి, కాలనీలోని పిల్లలు, పెద్దలు, కాలనీ ఆడపడుచులు అందరూ పాల్గొని రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వీట్లు పంచుకున్నారు.

# జ్వరం మలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి



అక్షర విజేత చిన్నంబావి వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో వీపనగండ్లా పి ఎచ్ సి పరిధిలోని అమ్మయిపల్లి గ్రామంలో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ విష జ్వరాలు రాకుండా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.హెల్త్ ఎజుకేటర్ కేశవులు మరియు స్థానిక సిబ్బందిచే గ్రామంలో సందర్శించి జ్వరా సర్వే మరియు ఆంటీ లార్వాల్ సర్వే చేస్తూ డెంగు పాజిటివ్ కేసుల ఇంటిని సందర్శించి ప్రతి ఇంటిలో పైరెత్రమ్ స్ప్రే చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా హెల్త్ ఎజుకేటర్ మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు అధికసంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా,మెదడువాపు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ,ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా డ్రమ్ములు,కుండలు సంపులను శుభ్రంగా కడుకొన్ని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచి నీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు.అదేవిదంగా ప్రతి సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు,కిటికీలు మూసుకొని ఉంచుకోవడంతో పాటు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని దోమల నివారణ కాయల్స్ వాడాలని చూచించారు.జ్వరం వచ్చిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సెంటర్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర,కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ( ఎన్జీవో )ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ చారకొండ బాబు,మరియు,కేశవులు హెచ్ ఈ ఓ,జిల్లా ఏఎల్ఓ టీమ్ సభ్యులు స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు,జహంగీర్,అండ్ బ్రీడింగ్ చెక్కర్ రవి,ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలు,గ్రామ శానిటేషన్ సిబ్బంది మునిస్వామి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, తదితర అంశాల గురించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని నీట్ యూనిఫామ్ తో విధులు నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో ఎవరైనా వృద్ధులు కానీ ఇతరులు కానీ రోడ్డు దాటేతందుకు ఇబ్బంది పడితే వెంటనే అక్కడికి వెళ్లి రోడ్డు దాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రమత్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఈ చాలన్ పెట్టి కేసులు వేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ పడ్డప్పుడు ఎవరైనా సిగ్నల్ జంప్ చేసే ప్రయత్నం చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని సూచించారు. అనుకోని పకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు వెంటనే చేయవలసిన విధుల గురించి అవగాహన కల్పించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడకుండా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసే విధంగా రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయకుండా చూసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రధమ చికిత్స తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.ప్రజలు కూడా ట్రాఫిక్ పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఏరి కోరి ప్రమాదాలు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రమాదంలో కాలు కానీ చెయ్యి కానీ ఏదైనా విరిగితే దాని బాధ అనుభవించిన వ్యక్తికి తెలుస్తుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. కోమటి చెరువు, సిద్దిపేట బైపాస్ రోడ్, రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ తదితర ప్రదేశాలలో బైక్ రైడ్ నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి బైక్ రైడ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, ఏఎస్ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా హరీశ్ రావు



అక్షర విజేత సిద్దిపేట బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీష్ రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తానన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట జిల్లా ఫోటో, వీడియో అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ సభ్యులు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, కార్య దర్శి గణేష్, కోశాధికారి లగిషెట్టి నవీన్, బుక్క శ్రీను, దండు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
సోమవారం ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజుమొత్తం18 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం కలక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో వేగం పెంచాలని సూచించారు. ఆయా శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను అధికారులకు గుర్తు చేశారు. వచ్చే ప్రజావాణి లోగా ఇప్పుడు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐడిఓసిలో రాఖీ సంబరాలు



అక్షర విజేత సిద్దిపేట ఐడిఓసిలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ కు రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు

# ఐడిఓసి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం

అక్షర విజేత సిద్దిపేట సోమవారం ఐడిఓసి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాసరెడ్డి వివిధ సమస్యలపై ప్రజల నుండి 8 అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యానికి గురవుతున్న చెక్ డ్యామ్ లు

-ధ్వంసమైనా మరమ్మత్తులు లేవు

-నెరవేరని లక్ష్యం

- చెత్త కుప్పలకే పరిమితమైన చెక్ డ్యాములు






అక్షర విజేత కొండపాక భూగర్భ జల వనరుల పెరుగుదల కోసం నిర్మించిన చెక్ డ్యాములు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ధ్వంసమై సంవత్సరాలు గడుస్తున్న మరమ్మతులు చేయకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు . కొండపాక మండలం దుద్దెడ శివారులోని వాగు పై పలుచోట్ల చెక్ డ్యామ్ లు నిర్మించారు. వర్షపు నీరు వాగు నుంచి వెంట వెంటనే వెళ్ళిపోకుండా నిలువ ఉంచడం కోసం భూగర్భ జల వనరుల పెంపుదల కోసం చెక్ డ్యాముల నిర్మాణం జరిగింది. నిర్మించారు కానీ వాటి నిర్వహణ మాత్రం లోపించింది. చిన్న చిన్న మరమ్మతులు సైతం చేపట్టకపోవడంతో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు చేయకపోవడం వల్ల అంతంత మాత్రాన పడే ఈ వర్షాల వర్షపు నీరు చెక్ డ్యామ్ లో నిలువ ఉండకపోవడం వృధాగా పోవడం జరుగుతుంది. అసలే వర్షాలు పడడం లేదు అడపాదడపా పడ్డ వర్షాలతో వర్షపు నీరు స్టోరేజీ అవడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.వెలికట్ట శివారులో చెక్ డ్యాం ఒక వైపు పూర్తిగా దెబ్బతింది. దాంతో వాగు నీరంతా వృధాగా వెళుతుంది. దానిని మరమ్మతు చేయాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి . వెలికట్ట శివారులో ఉన్న చెక్డ్యాము చెత్త కుప్పలకే పరిమితం అయిపోయింది. ఈ చెక్ డ్యామ్ ను మరమ్మతు చేయిస్తే అందులో నీళ్లు స్టోరేజ్ అయి అక్కడ ఉన్న ప్రజలకు రైతులకు కొంతలో కొంత మేలు జరుగుతుందని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. 2010 ఉమ్మడి రాష్ట్రంలో కట్టిన ఈ చెక్ డ్యామ్ ఎక్కడికక్కడ ధ్వంసమై వర్షాకాలంలో నీరు వృధాగా పోయి చెత్త కుప్పలకే పరిమితమైపోయింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని చెక్ డ్యాములను మరమ్మతులు చేసి భూగర్భ జల వనరుల పెరుగుదలకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కలిసి పని చేద్దాం

## అనంతవరంలో పాలకేంద్రం నూతన భవన నిర్మాణం ప్రారంభం



అక్షర విజేత మైలవరం ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కలిసి పని చేద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కి విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ సభ్యుని నిధులు వాటా ప్రకారం ఎలాగూ మంజూరు చేస్తారని, రాజధాని కి దగ్గరగా మైలవరం నియోజకవర్గంకు ప్రాధాన్యతనిస్తూ కేంద్రం నుంచి అదనంగా నిధులు మంజూరు చేయించాలని, దీనికి తగు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు విజ్ఞప్తి చేశారు.మైలవరం మండలం అనంతవరం గ్రామంలో 4.25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పాలకేంద్ర నూతన భవన నిర్మాణాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తో కలిసి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ..దివంగత ఎన్టీఆర్ పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం, సహకార రంగం పటిష్టం కోసం మాక్స్ చట్టాన్ని తీసుకొచ్చి సన్న, చిన్నకారు రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ హయాంలో సహకార వ్యవస్థ ఎంతో మెరుగుపడిందన్నారు.సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం.కానీ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సహకార వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేశారన్నారు. అమూల్ సంస్థను ఏపీలో ప్రవేశపెట్టి, స్థానిక డెయిరీలు కృష్ణా మిల్క్ యూనియన్, సంగం, హెరిటేజ్ సంస్థలను దెబ్బతీయాలని చూశారన్నారు. కానీ అప్రజాస్వామ్యక విధానాలను ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు.దుబారా ఖర్చుల వల్ల గాడితప్పిన ఆర్థికవ్యవస్థ.గత ప్రభుత్వ దుబారా ఖర్చుల వల్ల ఆంధ్రప్రదేశ్ పూర్తిగా అప్పులు పాలైందన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను అనుభవజ్ఞులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గాడిలో పెడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదాయాన్ని పెంచి పల్లెలను ప్రగతి బాటలోకి పయనింప చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు కృషి.మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు మండలం సున్నంపాడు, మునగపాడు గ్రామాల మధ్యన గత ప్రభుత్వం సేకరించిన సుమారు 270 ఎకరాలు భూమి నిరుపయోగంగా పడి ఉందన్నారు. ఈ భూమిని విజయవాడ ప్రాంత వాసుల ఇళ్ల స్థలాల కోసం అప్పట్లో కేటాయించారని కానీ ఒక్క ఇంటి నిర్మాణం కూడా జరగలేదన్నారు. కాగా ఈ భూమిని తాజాగా పరిశ్రమల కోసం కేటాయించినట్లయితే స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.విజయవాడ ప్రాంత వాసుల ఇళ్ల స్థలాలకు జక్కంపూడి శివారు ప్రాంతంలో సుమారు 50 ఎకరాలు భూమి కేటాయించి టిడ్కో ఇళ్ల మాదిరిగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టి పేదలకు ఇస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందన్నారు. దీనిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నానని, మంత్రి నారా లోకేష్ కి ఈ సమస్యపై ఇద్దరం కలిసి విజ్ఞప్తి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంపుకై రౌండ్ టేబుల్ సమావేశం

అక్షర విజేత కల్వకుర్తి కల్వకుర్తి నియోజకవర్గం తేదీ:20-08-2024 మంగళవారం నాడు తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో సమగ్ర కుల గణన మరియు వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపుకు సంబంధించి కల్వకుర్తి పట్టణం యుటిఎఫ్ భవన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రౌండ్ టేబుల్ సమావేశం కలదు . కావున పార్టీలకతీతంగా బీసీ బంధువులు. అందరూ హాజరై తమ యొక్క విలువైన సూచనలు సలహాలు బీసీ ఉద్యమ నిర్మాణం కల్వకుర్తిలో.బీసీ వాదం బలంగా నిర్మాణం చేయుటకు. మీ అభిప్రాయం తెలియజేస్తూ బీసీ ఉద్యమానికి మీ వంతు పూర్తి సహకారం అందించాలని మనవి. కల్వకుర్తి నియోజకవర్గం లో ఉండే అన్ని బీసీ సంఘాలకు కుల సంఘాలకు కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ పార్టీలలో ఉండే బీసీ నాయకులు అందరికీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అని ఒక ప్రకటనలో బీసీ సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తెలిపారు



# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

## – విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గానికి ముగ్గురు మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పర్యాటక శాఖ జీఎం నాథన్ తో పాటు పలువురు ఎమ్మెల్యే లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధికై ఆ ప్రాంతాల పరిశీలనకు ముఖ్య అతిథిలుగా రానున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ శ్రేణులను, వివిధ శాఖల అధికారులను కోరారు. సోమవారం సాయంత్రం తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవులగుట్ట వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు గణపురం మండలంలోని గణపసముద్రం చెరువు, కోటగుళ్ళు, మైలారం గుహలు, రేగొండ మండలంలోని పాండవుల గుట్టలను జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ఆర్డీవో మంగీలాల్, భూపాలపల్లి ఫారెస్ట్ రేంజర్ నరేష్, చిట్యాల సీఐ మల్లేష్, గణపురం, రేగొండ ఎస్సై లు అశోక్, సందీప్ కుమార్, రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రేపటి మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అట్టి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు.

– ఉదయం 9:30 గంటలకు రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవాలయంకు చేరుకుని మంత్రులు స్వామి వారిని దర్శించుకుని, రూ.12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు మంత్రులు టెంకాయ కొట్టి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

– ఉదయం 10:30 గంటలకు కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామం మీదుగా తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీ బుగులోని వేంకటేశ్వరస్వామి గుట్ట, పాండవుల గుట్టకు చేరుకుని పరిశీలిస్తారు. ఈ రెండు గుట్టలను కలుపుకొని ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పాండవుల గుట్ట, బుగులోని గుట్టకు వివిధ గ్రామాల నుండి వచ్చే రహదారులను అభివృద్ధి చేయడం తదితర సౌకర్యాలపై వివిధ శాఖల అధికారులతో మంత్రులు చర్చిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

– మధ్యాహ్నం 12:30 గంటలకు గణపురం మండలం మైలారం గ్రామంలోని గుహలను పరిశీలించి, అక్కడి నుండి గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువును మంత్రులు పరిశీలించి, చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం, అవసరమైన సదుపాయాలు కల్పన, తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.

– మధ్యాహ్నం 2:15 గంటలకు గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళ పరిసర ప్రాంతాలను విజిట్ చేసి, అక్కడి నుండి మంత్రులంతా ములుగు జిల్లా పర్యటనకు వెళ్లనున్నట్లు ఎమ్మెల్యే మీడియాకు వెల్లడించారు. కావున, ఇట్టి మంత్రుల పర్యటనలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు, మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జీఎస్సార్ కోరారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టగలరు

## -ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు.
## -త్వరలోనే మరమ్మత్తులు పూర్తి అయ్యేలా చూస్తా : ఎమ్మెల్యే హామీ.





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందిగా మారిన రోడ్డు పనులు చేయాలంటూ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం పత్రం అందజేశారు..కేశంపేట మండలంలోని కొండారెడ్డి పల్లి నుంచి చిన్నరేవల్లి వరకు వెళ్లే లింక్ రోడ్డు గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది.కావున ఎమ్మెల్యే ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టేలా చూడాలని గ్రామస్తుల తరపున కోరుతున్నారు.అంతేకాకుండా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని కోరుతూన్నారు.ఇందులు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి,త్వరలోనే రోడ్డు మరమ్మతులు,వాటర్ ట్యాంక్ నిర్మాణం, సీసీ రోడ్లను పూర్తి చేయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పి శెట్టి సుదర్శన్,వట్టల లింగం యాదవ్,తార్నాక శ్రీనివాసరావు,గంటల లింగం ముదిరాజ్,తిప్పిశెట్టి కరుణాకర్,మహమ్మద్ రుక్మద్ తదితరులు ఉన్నారు...

# అత్యాచార నిందితులను నడిరోడ్డుపై ఎన్కౌంటర్ చేయాలి

## – మౌనితకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం
## –మహిళ చట్టాలు పేపర్ల కె పరిమితం అవుతున్నాయి.



**అక్షర విజేత,రంగారెడ్డి బ్యూరో:** జిల్లెడు చౌదరిగూడెం మండలం చింతకుంట గ్రామపంచాయతీలో కొవ్వొత్తుల భారీ ప్రదర్శన ర్యాలీ గ్రామ నాయకులు యువ నాయకులు నిర్వహించారు.కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లేడ్ చౌదరిగూడెం మండలం చింతకుంట గ్రామపంచాయతీలో నాయకులు యువ నాయకులు చౌరస్తాలో కొవ్వొత్తుల భారీ ప్రదర్శన చేసి మౌనిత కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం ఏఐఎస్ఎఫ్.షాద్ నగర్ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని నిందితులను గుర్తించి వారికి నడిరోడ్డు పైన ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు నిత్యం వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అని కోరారు.ఏదో ఒక చోట మహిళలపై

ఆగయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ఆయన కోరారు అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటి పడావో అనే నినాదం ఎక్కడ ? అని అన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ త్వరగా విచారణ పూర్తి చేసి నిందితులను నడిరోడ్డుపై ఎన్కౌంటర్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో విట్టల్ నాయక్,రామ్ చరణ్,వినోద్ నాయక్,పాండు,ఆకాష్ నాయక్,సునీల్ రెడ్డి నాయక్,గబ్రు కుమార్,సంతోష్,అనిల్,శ్రీను,రవి,రాహుల్,అజయ్ శంకర్ నాయక్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

## -అన్నయ్యలకు రాఖీ కట్టిన బోయ జోషిత



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** అన్నా చెల్లెలు అనుబంధం జన్మజన్మల సంబంధం అన్నట్టుగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నయ్యలకు చెల్లెల్లు, అక్కలు రాఖీ కట్టారు. అమ్మలో మొదటి అక్షరం, నాన్నలో చివరి అక్షరం కలిస్తే అన్నా అనే పవిత్రమైన సంబంధం ఏర్పడుతుంది.సోమవారం రాఖీ పౌర్ణమి నీ పురస్కరించుకొని బోయ జోషిత తన అన్నయ్యలైన సంజీవ్ కుమార్, రాజు, మహేష్, జశ్వంత్ లకు రాఖీ కట్టి భవిష్యత్తులో మనమందరం ఇలాగే కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం తమ అన్నయ్యలకు తప్పనిసరి గా రాఖి కట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా జోషిత మాట్లాడుతూ భవిష్యత్తులో నాకు ఏమైనా సమస్య వస్తే మీరందరూ నన్ను ఆదుకోవాలని అన్నారు.

# ప్రేమానురాగాలకు చిహ్నం రాఖీ పండుగ

## -తాండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, బాల్ రెడ్డి (రక్షాబంధన్) శుభాకాంక్షలు



**అక్షరా విజేత, తాండూరు** సోమవారం నాడు శ్రావణ పూర్ణిమ తిథి వేళ రాఖీ పండుగ వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం, ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్ల పక్షం పౌర్ణమి తిథి వేళ రాఖీ పండుగ జరుపుకుంటారు. ఈ మేరకు తాండూర్ నియోజకవర్గంలో రాఖీ పండుగ సోమవారం ఘనంగా జరుపుకున్నారు.

రాఖీ పండుగను ప్రపంచ వ్యాప్తంగా సోదర, సోదరీమణులందరూ జరుపుకుంటారు.

ముఖ్యంగా భారతదేశంలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు.

రాఖీ పండుగ విశిష్టతలేంటి?

రాఖీ అంటే రక్షణ అని అర్థం. రక్షా బంధన్ లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం(రక్షా బంధన్) కడతారు. తమ సోదరులందరూ అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుతూ.. వారి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ ఎర్రని దారంతో రక్షాబంధన్గా తయారు చేసి చేతికి కడతారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, అక్క చెల్లెలు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్, బాల్ రెడ్డి మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళు ,అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాల అనుబంధానికి రాఖీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు .ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గ సోదర, సోదరీమణుల అందరికీ శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. అర్జిదారుల నుండి స్వీకరించిన రెవిన్యూ సమస్యలపై నేరుగా తహసిల్దార్లతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. సమస్యల దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి లో డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయం భవనం మంజూరుకు నిధులు చేయగలరు.!

### మంత్రిని కలసి లేఖ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.!



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** షాద్ నగర్ నియోజక వర్గంలోని జిల్లేడ్ చౌదరిగూడ మరియు నందిగామ మండల రెవెన్యూ కార్యాలయ భవనం మంజూరు గురించి రోడ్లు,భవనాలు & సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖను అందజేసిన షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తదితరులు...

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** సోమవారం హైదరాబాదు నుండి జిల్లాల అదనపు కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ, మునిసిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఎల్ ఆర్ ఎస్ కింద వచ్చిన దరఖాస్తులు ఇప్పటివరకు పరిష్కరించినవి ఇంకా పరిష్కరి ంచాల్సిన వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల ఆమోదం కొరకు నియమించబడిన కమిటీలు సంబంధిత దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రుణాలు, మహిళా క్యాంటీన్లు, స్వచ్ఛదనం పచ్చదనం తదితర కార్యక్రమాలపై వివరాలు అడిగి, ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు విజయవంత మయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కమిషనర్ రాజు, మున్సిపల్, మెప్మా, పంచాయతీ శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన

## ఆర్టీసీ నర్సంపేట డిపో సిబ్బంది

### – ఆర్టీసీ డీఎం చొరవతో వెంటనే దవాఖానకు తరలించిన డ్రైవర్,కండక్టర్



**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కాదు. ప్రయాణికుల ప్రాణాలను సైతం కాపాడగలమని నిరూపించి మానవత్వం చాటారు. ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన సిబ్బంది.

ఆదివారం ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన టీఎస్ 24 జడ్ 0023 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ బస్సు హనుమకొండ నుండి నర్సంపేటకు బయలుదేరింది. నర్సంపేట బస్టాండ్ రాగానే బస్సులోని ప్రయాణికులందరు దిగిపోతుండగా 21 సంవత్సరాల యువకుడొకరు మాత్రం బస్ దిగకుండా తను కూర్చున్న సీట్ లోనే ప్రమాదకరమైన ఫిట్స్ వచ్చి కొట్టుమిట్టాడుతూ పడిపోవడాన్ని గమనించిన ఆన్ డ్యూటీ కండక్టర్ మంద రాజు అప్రమత్తమై ఆలస్యం చేయకుండా అంబులెన్స్ 108కు, డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మికి ఛరవాణిలో సమాచారాన్ని అందించాడు. బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణికుడైన డాక్టర్ స్పందించి ఫిట్స్ తో ఉన్న ఆ యువకుడన్ని . అంబులెన్స్ రాక ఆలస్యం కావడంతో డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి సూచన మేరకు అదే బస్సును పోలీసులు, డీఐ తోటకూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ కేఎన్.గౌడ్, కండక్టర్ మంద రాజులు వెంటనే స్థానిక పట్టణంలో గల ప్రభుత్వ జిల్లా దవాఖానకు తరలించారు. వెంటనే డాక్టర్లు ఆ ప్రయాణికుడికి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడగలిగారు. ఇలా సకాలంలో ఆ ప్రయాణికుడి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటిన కండక్టర్ మంద రాజు, డ్రైవర్ కేఎన్. గౌడ్ ను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అభినందించగా... ప్రయాణికుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆ యువకుడిది మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పేరుపుగొండ అజయ్ గా గుర్తించిన ఆర్టీసీ అధికారులు అతడి వద్ద లభించిన రెండు 40 వేల విలువైన సెల్ ఫోన్ లను, కొంత నగదు సొమ్మును అతడి బంధువులకు అందించి స్ఫూర్తిగా నిలిచారు.

### భైంసా ఆశ్రమ పాఠశాలలోని

# పీఎంశ్రీ నిధుల గోల్ మాల్ ?

**-ఆకస్మిక తనఖీ చేసిన డిటిడిఓ అధికారి జాదవ్ అంబాజీ.**

**-ఆశ్రమ బాలికల ప్రిన్సిపల్ స్వర్ణ మంజుల ద్వారా లిఖిత పూర్వక రికార్డులను స్వాధీనం చేసుకున్న అధికారి.**







**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలో ని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో పీఎం శ్రీ నిధులు అయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజరామ్ ఆరోపించారు. గత కొన్ని నెలల క్రితం పాఠశాలలో విధులు నిర్వహించిన స్వర్ణ మంజూల మంజూరైన పి.ఎం.శ్రీనిధులను గోల్మాల్ చేసిందని ఆయన అన్నారు. ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భోజరామ్ గత సంవత్సరములో డిప్యూటేషన్ లో భాగంగా కుబీర్ మండలంలోని డోదర ఆశ్రమ బాలుర పాఠశాలలో బాధ్యతలు నిర్వహించారు. తన డిప్యూటేషన్ రద్దు కావడంతో ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. తనకంటే ముందు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన స్వర్ణ మంజూల ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బదిలీ కావడం తో తాను పూర్తిగా బాధ్యతలు చార్జీ సమర్పించానని తనకు తనకు మాత్రం భైంసా ఆశ్రమ బాలికల పాఠశాల పూర్తి బాధ్యతలు చార్జి ఇవ్వలేదని అన్నారు. తక్షణ కార్యచరణ కోసం నేను డ్రా చెల్లింపులు అలవెన్స్ అమలు చేయడానికి నమూనా సంతకాన్ని సమర్పించానని, కానీ ఆమె మాత్రం నాకు చార్జ్ ఇవ్వలేక పోయిందని, అన్నారు. బ్యాంక్ స్టేట్మెంట్ చూసేందుకు కూడా నాకు ఎలాంటి చార్జ్ ఇవ్వలేదన్నారు. ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల భైంసాలో బాధ్యతలు నిర్వహించిన డి. స్వర్ణ మంజూల తాను విధులు నిర్వహిస్తున్న పదవి కాలంలో పీఎం శ్రీ నిధులు ? ?.4.16939 రూపాయలు మంజూరయ్యాయని, ఆ మొత్తాన్ని ఆమె డ్రా చేశారని అన్నారు. పీఎం శ్రీ నియమ నిబంధనాల ప్రకారం పాఠశాలలో ఎలాంటి అభివృద్ధి పనులు కనిపించడం లేదని భోజరామ్ ఆరోపించారు. ఇదే విషయమై గత నెల నిర్మల్ జిల్లా డిటిడిఓకు ఫిర్యాదు చేశానని అదేవిధంగా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యా అధికారికి కూడా ఫిర్యాదు. చేశానని కానీ ఇంతవరకు ఏ అధికారి స్పందించలేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పీఎం శ్రీ నిధులను పరిశీలించి పాఠశాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందించిన డిటిడిఓ అంబాజీ.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి. స్వర్ణ మంజూరు కి వివరణ కోరగా తాను పీఎం శ్రీ నిధుల మొత్తం విద్యార్థుల విహారయాత్రలకు వినియోగించానని ఈ సందర్భంగా అడిట్ కూడా చేసుకున్నానని ఆమె తెలియజేశారు, పాఠశాలలో ఆధునిక సౌకర్యాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరైన 4,16,939. కేవలం విహారయాత్రలకు వినియోగించడం ఎంతవరకు సమంజసం ఈ సందర్భంగా అధికారులు స్పందించాలి, ఆ నిధులను పాఠశాల అభివృద్ధికి సాంకేతిక సాధనాలు సమకూర్చానని లిఖితపూర్వకంగా ఫైళ్ళను ప్రిన్సిపల్ స్వర్ణ మంజుల డిటిడిఓ అంబాజీ కు అందజేశారు. మరియు డిటిడిఓ జాదో అంబాజీ విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు మరియు వారి ద్వారా లిఖితపూర్వకంగా పత్రాలు తీసుకున్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులను ఫైళ్లను సమర్పిస్తామని ఆ తర్వాత విచారణ భాగంగా చర్యలు చేపడతామని అన్నారు.

### సీజినల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని డిటిడిఓ జాదవ్ అంబాజీ.

సీజనల్ వ్యాధులు తీసుకోవలసిన చర్యలపై ఏఎన్ఎం..కల్పన తో మాట్లాడుతూ. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గనియా వంటి వ్యాధులు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలలు, వసతి గృహాల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ప్రతి వసతి గృహంలో వైద్య సిబ్బంది, మందులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. దోమలు వ్యాపించకుండా నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్, దోమల నివారణ రసాయనాల పిచికారి ప్రక్రియ నిరంతరం కొనసాగించాలన్నారు. కిటికీలకు దోమ తెరలను అమర్చుకోవాలని తెలిపారు. అన్ని వసతిగృహాలు, పాఠశాలలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతులలో మొబైల్ ఫోన్లన అనుమతి ఇవ్వద్దని ప్రిన్సిపల్ స్వర్ణ మంజుల కు అన్నారు

# మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన రక్షణ లేదు

**-కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం హత్య చేసిన దుండగులను బహిరంగంగా ఉరి తీయాలి**

**-చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ ఏఐటియుసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె రామస్వామి డిమాండ్**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** దేశంలో మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన రక్షణ లేదని ఆగ్రహించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె రామస్వామి..సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కోల్ కతాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం మరియు హత్య పైన ర్యాలీ మరియు అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కె రామస్వామి మాట్లాడుతూ,,,కోల్ కతాలో ఆగస్టు 9వ తారీకు రాత్రి

జూనియర్ డాక్టర్ పైన రాత్రి మూడు గంటల సమయంలో అత్యాచారం హత్య జరిగిన సంఘటన మనందరికీ తెలిసిందే స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న కూడా మహిళలకు ఇంకా స్వాతంత్రం రాలేదని ఆ జూనియర్ డాక్టర్ అత్యాచారానికి హత్యకు గురి అయిన ఆమె ఆత్మహత్య చేసుకుందని వాళ్ళు తల్లి తండ్రికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగింది సంజయ్ అనే అత్యాచారి కోల్కతాలోని పోలీస్ స్టేషన్లో తాత్కాలికంగా పనిచేస్తున్నాడు 2019 నుంచి అతను పోలీస్ స్టేషన్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఒక ఐదేళ్ల నుంచి కొనసాగుతున్నాడు ఈరోజు నేర్పయ రెండో ఘటన అని చెప్పుకోవచ్చు నిర్భయ ఘటన బస్సులో జరిగిందని తెలిపారు.జూనియర్ డాక్టర్ ఒక గవర్నమెంట్ హాస్పటల్లో అనేక మంది సిబ్బంది జనాలు కలిగి ఉన్న ప్రదేశంలో ఇలాంటి సంఘటన జరగడం ఆశ్చర్యకరం పోస్ట్ పోస్టుమాష్టం రిపోర్ట్ ప్రకారం అత్యాచారం పాల్పడిన వారి దాంట్లో ఇంకా ఇద్దరు ముగ్గురు ఉండొచ్చు అని చెప్పేసి అని డాక్టర్ల రిపోర్ట్ ప్రకారం తెలుస్తుంది కాబట్టి అత్యాచారానికి హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి,ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా ఇంకా కఠినమైన చట్టాలను తేవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రబలింగం,కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ,మండల అధ్యక్షుడు శివ,గీత పనివాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్,జలీల్,వెంకటయ్య,సీనియర్ నాయకులు డాక్టర్ శౌరీలు,యాదగిరి,మహిళా నాయకురాలు లలితమ్మ,వెంకటమ్మ, పెంటయ్య,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు...

# తల్లిని పోగొట్టుకుని అనాధగా మిగిలి అంత్యక్రియలకు సైతం

**-ఆర్థిక భారాన్ని తన భుజాలపై వేసుకున్న ఓ చిన్నారి కథ ఇది**

**- ఎవరన్నారు మానవత్వం మంట కలిసి పోయిందని..!!**

**- ఇలా జరిగిందని సోషల్ మీడియాలో గ్రామ యువకులు పోస్ట్ చేయడంతో జిల్లా యంత్రాంగంతో పాటు ఢిల్లీ వరకు వెళ్లిన వీడియో. -అన్ని విధాలుగా తమ వంతు సహకారాలు అందిస్తామని సిబిఐ ఆఫీసులో పనిచేసే ఓ ఉద్యోగి గ్రామస్తులకు ఫోన్లో సమాచారం ఇచ్చారు.**



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బేల్ తరోడ గ్రామానికి చెందిన ఈ చిన్నారి దుర్గా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటోంది. గత కొన్ని సంవత్సరాల కిందట తండ్రి చనిపోవడంతో తల్లి గంగామని (36) తనను అల్లారుముద్దుగా పెంచుకుంటూ కూలి నాలి చేసుకుని ఒంటరి జీవితాన్ని బతుకుతోంది. ఒక్కగానొక్క కూతురు దుర్గ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రం బాగా లేనప్పటికీ బతుకు బండిని నడిపించుకుంటూ వచ్చింది తల్లి గంగమని ఏమైందో తెలియదు గానీ అనారోగ్య పరిస్థితుల వల్ల అని ఒకరు జీవితంపై విరక్తి చెంది అని మరొకరు అంటున్నారు ఎందుకంటే తను శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో దుర్గా అనాధగా మిగిలిపోయింది. నా అనేవారు లేక బంధువులనే వారు రాక తల్లి గంగామణి అంత్యక్రియలు ఎలా నిర్వహించాలో తెలియక ఆ చిన్నారి మనసు ఎంత తెల్లటిల్లిపోయి ఉంటుందో ఆలోచిస్తే కన్నీళు వస్తాయి. ఈ విషయం తెలుసుకున్న సీఐ మల్లేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు చిల్లిగవ్వ లేకపోవడంతో సిఐ మల్లేష్ ఎస్ఐ సాయికిరణ్ తో పాటు బైంసా కానిస్టేబుల్ ప్రమోద్ లు కలిసి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రమా యువకులు సైతం సోషల్ మీడియాలో ఈ చిన్నారిని ఆదుకోండి అని అంత్యక్రియలకు సైతం సరిపోయేంత డబ్బులు ఎవరైనా దాతలు ఇస్తే బాగుంటుందని ప్రచారం చేయడంతో చాలామంది స్పందించారు. కేవలం నిమిషాలలో కొన్ని గంటలలో వందల మంది తమకు తోచినంత సహాయాన్ని సైతం అందించారు ఈ విషయాన్ని తెలుసుకున్న వేరే రాష్ట్రాల నుండి కూడా పలువురు ఫోన్లలో ఆ గ్రామ యువకులతో మాట్లాడి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.అలా సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ అవ్వడంతో నిర్మల్ జిల్లా కలెక్టర్ సైతం వీడియో కాల్ లో మాట్లాడి చిన్నారికి ధైర్యాన్ని ఇచ్చారు త్వరలోనే అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే దిశగా చర్యలు తీసుకుంటామని వీలైతే వచ్చి కలిసే ప్రయత్నం చేస్తానని హామీలు - ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఆ వీడియోను చూసినవారు సైతం బాధపడే విధంగా ఆ చిన్నారి దుర్గా జీవితాన్ని చూపించారు. తలకొరివి పెట్టేందుకు తల్లిదండ్రులకు కొడుకులు ముఖ్యమని చాలా చోట్ల మనం వింటూ ఉంటాం కానీ కన్నతల్లి సైతం తనను వదిలేసి వెళ్లిపోవడంతో తల్లి అంత్యక్రియలను చిన్నారి దుర్గ చేయడంతో ఆ వీడియో కాస్త వైరల్ గా మారింది. అది చూసిన పలువురు విధి ఆడే వింత నాటకంలో ఇది ఒక భాగమేనని అయినప్పటికీ ఇంత చిన్న వయసులో ఆ పాపకి అంత ఘోరమైన శాపాన్ని ఆ దేవుడు ఎందుకు ఇచ్చాడో అని చాలామంది మాట్లాడుకున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆత్మహత్యలు జరిగినప్పుడు పోలీసుల చర్యలు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే కానీ ఇక్కడ అందుకు భిన్నంగా జరగడంతో పలువురు వారిని అభినందిస్తున్నారు. దాంతోపాటు ఇలా అనుకుంటున్నారు కూడా పిల్లలను ఆశీర్వదించేటప్పుడు పెద్దలు అష్టైశ్వర్య ప్రాప్తిరస్తు అని దీవించడం వింటూనే ఉంటాం. అయితే ఆ అష్టశ్వర్యాలు ఉంటేనే మనిషి గొప్పవాడు కాలేడు. సేవా గుణం, సమాజం పట్ల ప్రేమ ఉంటేనే ఒక వ్యక్తికి సంఘంలో నిజమైన పేరు, ఆనందమయజీవితం కలిగేది. అలాంటి వ్యక్తులే నేడు తారస పడ్డారు. వారే నిర్మల్ జిల్లా పోలీస్ లు.. పోలీసులు అంటేనే కాఠిన్యం అని భావిస్తారు కొందరు కానీ శాంతి భద్రతల పర్యవేక్షణే కాదు..!! పరిమళించే మానవత్వం కూడా మాలో ఉందని ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్సై సాయి కిరణ్, భైంసా టౌన్ పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ లు నిరూపించుకున్నారు. వారితో పాటు ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు కూడా ఇందులో పాల్గొన్నారు. బేల్ తరోడ గ్రామంలో ఓ తల్లిని పోగొట్టుకొని అనాధగా మారిన చిన్న పాపకి ఆర్థికంగ సహాయం చేసారు.

## తానూర్ మండలం బేల్ తరోడ గ్రామానికి చెందిన బాలిక దుర్గ కి అన్ని విధాలుగా అండగా ఉంటాము : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ తల్లి ఆత్మహత్యతో అనాధగా మారిన దుర్గకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బాలిక చదువుతో పాటు భవిష్యత్ అవసరాలు, సదుపాయాలు కల్పించేలా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే మంత్రి కోమటి రెడ్డి వెంకటి రెడ్డి తక్షణ సహాయంగా ఒక లక్ష రూపాయలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో ఫిక్స్ డిపాజిట్ చేయించారన్నారు. బాలికతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి అన్ని విధాలుగా ధైర్యం చెప్పి, ఓదార్చడం జరిగిందన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, బాలల సంరక్షణ అధికారి, సైక్రియార్టిస్ట్, ఇతర అధికారులు గ్రామంలో బాలికను కలిసి ధైర్యం చెప్పడంతోపాటు అంగన్వాడి సిబ్బందితో నిత్యావసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం పది వేల రూపాయలను అందజేయడం



జరిగిందన్నారు. బాలికకు చదువుతోపాటు ఇతర వసతులు కల్పించేలా జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# తల్లి లేని బాలికకు సీఎం రేవంత్ భరోసా

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు ఆదేశాలు జారీ చేసిన సీఎం.**

**అక్షర విజేత నిర్మల్ ప్రతినిధి నిర్మల్** తల్లి అంత్యక్రియలకు డబ్బుల కోసం భిక్షాటన చేసిన బాలికకు అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం రేవంత్ భరోసానిచ్చారు. విద్య, వైద్య, ఇతర అవసరాలకు అండగా నిలవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష్ అభినవ్ ను ఆదేశించారు.సీఎం ఆదేశాలతో ఆమెకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్య, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.



# సోమవారం సరస్వతి శిశు మందిరంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా జరిగింది



**అక్షర విజేత సంగారెడ్డి** ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సరాపు శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి రక్షాబంధన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇందులో విద్యార్థులు ఆచార్యులు మాతాజీలు పాల్గొన్నారు చిన్నారి విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం ఈ దేశానికి రక్ష అని సంకల్పం తీసుకున్నారు తర్వాత పురవీధుల గుండా ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లి ఎమ్మార్వోకు డిప్యూటీ ఎమ్మార్వోకు ఇతర సిబ్బందికి రక్షణ కట్టారు. తర్వాత స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ అపర్ణ పార్టీల రక్ష కట్టి శు భాకాంక్షలు తెలిపారు తర్వాత స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి కుటుంబానికి వెళ్లిశ్రీ చింతా ప్రభాకర్ గారికి మరియు చింతా సాయి గారికి అక్కడున్న కార్యకర్తలకు రక్షణ కట్టారు శు భాకాంక్షలు చెప్పారు పురవీధుల గుండా పుర ప్రముఖులకు ఇతరులకు రక్షణ కట్టి మన సంస్కృతి సాంప్రదాయాల్లో ఒక భాగమైన రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్దలంతా చేసేటటువంటి క్రమశిక్షణతో కూడుకున్న ఉత్సవాలు ఎవరు చేయరని నిజంగా విద్యార్థులు చాలా చురుకైన వారిని అందరి కొనియాడారు. ఇందులో పాఠశాల కార్యదర్శి సరా శ్రీనివాస్ గారు ప్రధానాచార్యులు తమ్మలి సంగమేశ్వర్ గారు బాలమణి మాతాజీ ఉమారాణి మాతాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పేటలో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు



**అక్షర విజేత సంగారెడ్డి** సదాశివపేట పట్టణంలో సోమవారం ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు నాగుల విజయకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాలు రాక చాలామంది ఫోటోగ్రాఫర్ గా మారుతున్నారన్నారు. లక్షల పెట్టుబడులు పెట్టి నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలంటే ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు అందించి ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయ చింతన్, గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, కోశాధికారి కర్ణాకర్, పిఆర్ఓ సత్తిబాబు , సలహాదారులు రాఘవేందర్, సభ్యులు దేవదాస్, మధు, నరేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ మండలం బేల్ తరోడ గ్రామానికి చెందిన బాలిక దుర్గ కి అన్ని విధాలుగా అండగా ఉంటాము జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా తల్లి ఆత్మహత్యతో అనాధగా మారిన దుర్గకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి బాలిక చదువుతో పాటు భవిష్యత్ అవసరాలు, సదుపాయాలు కల్పించేలా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 50వేలు, మంత్రి కోమటి రెడ్డి వెంకటి రెడ్డి లు బాలికతో మాట్లాడి బాలిక పేరు మీద లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేయించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి అన్ని విధాలుగా ధైర్యం చెప్పి, ఓదార్చడం జరిగిందన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, బాలల సంరక్షణ అధికారులు గ్రామంలో బాలికను కలిసి ధైర్యం చెప్పడంతోపాటు అంగన్వాడి సిబ్బందితో నిత్యావసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం పది వేల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. బాలికకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# ఫార్మసిస్ట్ మండల అధ్యక్షుడిగా వంగా నిరంజన్ రెడ్డి



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వంగా నిరంజన్ రెడ్డి ను ఫార్మసిస్టు సంక్షేమ సంఘం మరిపెడ బంగ్ల మండల అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు కొత్తగా నియమించబడిన మండల మరిపెడ బంగ్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రిజిస్టర్ ఫార్మసిస్ట్ ల సంక్షేమానికి వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తాను ఫార్మసీ చట్టాలు అమలుకు రిజిస్టర్ ఫార్మసిస్ట్ ల హక్కులు ప్రజారోగ్య రక్షణకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు ఈ సందర్భంగా తనను ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘానికి మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు సహకరించిన మహబూబాబాద్ అధ్యక్షులు తన్నీరు వేణు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల మెడికల్ షాపు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను సోమవారం హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు సురేష్ - అంజనీ దేవి దంపతులు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లకు 5 గ్రాముల బంగారు ముక్కెరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి పురేంద్ర కుమార్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిపల్లి లో పిడుగుపాటుకు విద్యార్ధి మృతి

**-ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని**

**మాజీ సర్పంచ్ అమృత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు కోరుతున్నారు**





**అక్షర విజేత, తాండూరు** సంకిరెడ్డిపల్లిలో పిడుగు పడి విద్యార్థి మృతి ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.
తాండూరు మండలం సోమవారం సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఘడిసంగాపురం విట్టలప్ప పద్మమ్మ కుమారుడు కార్తీక్ 14 సంవత్సరాలు జీనుగుర్తి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాలకు సెలవు ఇవ్వడంతో సోమవారం వారి సొంతం మేకలు ఆవులు మేపేందుకు గ్రామం చెందిన తూకారాం పొలానికి వెళ్ళాడు పశువులకు మేత ఎక్కువ ఉండడంతో అక్కడే ఉండిపోయాడు దాదాపు మూడు గంటల ప్రాంతంలో సంకిరెడ్డిపల్లి లో భారీ భారీ వర్షం పడింది వర్షానికి కార్తీక్ పొలం వద్దనే అలాగే ఉండిపోయాడు. పెద్ద శబ్దంతో పిడుగు పడి కార్తీక్ బట్టల్లో నుంచి పగలు వస్తున్న సంఘటన సమీపంలో సాయికుమార్ అనే వ్యక్తి పసిగట్టాడు వెంటనే వర్షంలోని ఊర్లోకి పరిగెత్తి కార్తిక్ ఇలా అయ్యింది అని చెప్పడంతో తండ్రి విఠలపతో పాటు ఇస్మాయిల్ సలీం ఖాన్ శ్రీనివాసరెడ్డి రాజు పండరి పలువురు గ్రామస్తులు వర్షంలోనే పరిగెత్తారు అప్పటికే కార్తీక్ కోల్పోయాడు శ్రీనివాస్ రెడ్డి కారులో తాండూర్ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు పరిశీలించిన వైద్యులు కార్తీక్ చనిపోయాడని చెప్పడంతో కుటుంబ సభ్యులు విలపించారు కార్తీక్ వ్యవసాయ పనులు చేస్తూ పాఠశాల కెళ్ళి చక్కగా చదువుకునేవాడని గ్రామస్తులు తెలిపారు మృతుడి కి తండ్రి విట్టలప్ప తల్లి పద్మమ్మ ఇద్దరు సోదరులు ఉన్నారు మరోవైపు గ్రామ మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరోవైపు భారీ వర్షంలో పిడుగు పడి విద్యార్థి కార్తిక్ మృతిచెందడంతో బంధుమిత్రులు కన్నీటిపూరంతమయ్యారు

# నిర్మల్ పోలీస్ ..మీ పోలీస్..

**-బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానం లో దొంగతనం కేసులో కేవలం మూడు రోజుల్లో దొంగను పట్టుకున్న నిర్మల్ జిల్లాపోలీసులు.. -ఇచ్చిన మాట ప్రకారం దొంగతనం జరిగిన మూడు రోజుల్లోనే దొంగను పట్టుకున్న నిర్మల్ జిల్లా పోలీసులు...**




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బుధువారం గురువారం రాత్రి సమయంలో జ్ఞాన సరస్వతి దేవస్థానం లో జరిగిన దొంగతనం కేసును ఛేదించిన బాసర పోలీసు సిబ్బంది. కొసిడిగా సాయికుమార్ S/o సాయిలు, వయసు 21 సంవత్సరములు , నివాసము నందిగావ్ గ్రామం, నవీపేట్ మండలం, నిజామాబాదు జిల్లా . అనేవాడు బుధువారం గురువారం రాత్రి సమయంలో అమ్మవారి దేవస్థానంలోకి జొరబడి ఉండి పగులకొట్టి 14200 సొమ్మును తీసుకుని వెళ్ళటం జరిగింది. ఇట్టి దొంగతనన్ని చాలా సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల స్వయంగా రంగం లోకి దిగి దేవస్థానం కి వెళ్లి అన్ని కోణాల్లో పరీక్షించి భైంసా ఏఎస్పి.అవినాష్ కుమార్.నేతృత్వంలో ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, బాసర ఎస్ఐ గణేష్, మోహన్ సింగ్ కానిస్టేబుల్ మరియు కొంతమంది పోలీసు సిబ్బంది తో ఒక ప్రత్యేక టీం నీ ఏర్పాటు చేయటం జరిగింది.ఈ టీం ఎస్పి మరియు ఏఎస్పి. ల సూచనలతో కేవలం రెండు రోజుల్లో సీసీటీవీ మరియు పోలీసు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో దొంగని పట్టుకోవటం జరిగింది.

కేసు వివరాలు...

కొసిడిగా సాయికుమార్ S/o సాయిలు, వయసు 21 సంవత్సరములు , నివాసము నందిగావ్ గ్రామం, నవీపేట్ మండలం, నిజామాబాదు జిల్లా అనువాడు తాగుడికి అలవాటు పడి సులభంగా డబ్బు పొందాలని ఆలోచన తో బుధువారం గురువారం రాత్రి సమయంలో బాసర జ్ఞాన సరస్వతి అమ్మ వారి దేవస్థానంలో హుండీ పగులకొట్టి దొంగతనం చేసి 14200 సొత్తుని ఎత్తుకెళ్లినాట్టు జిల్లా ఎస్పి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీం మొదట సీసీటీవీ లో రికార్డు అయిన ఫోటోలని కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో అతని విజువల్స్ గుర్తుపట్టి అరెస్ట్ చేశారు. అతను నిన్నటి రోజు అనగా ఆదివారం 18 జులై రోజున నేరస్తుడు బాసర ఆలయ పరిసరాలలో ఎక్కువమంది ఉంటారని మల్లి ఏదైనా దొంగతనం చేదామని వస్తుండగా బాసర పోలీస్ లు పట్టుకొని చూడగా సీసీ ఫూటేజ్ లో ఉన్న వ్యక్తి నేరస్తుడు ఒకేలా ఉండటం గమనించి విచారించగ నేరం ఒప్పుకున్నాడు. అతని వివరాలు తెలుసుకునగా అతను ఆర్మూర్ లొ ఉండేవాడని, 2 సవత్సరాల క్రిందట వివాహం చేసుకుని తన భార్య ఇల్లు అయినా నందిగావ్ గ్రామం, నవీపేట్ మండలంలో ఉంటున్నాడు. గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్ లో పని చేసి ఈ మధ్య అతన్ని విచారించగా దొంగతనాన్ని ఒప్పుకొని విలువైన రియల్ మీ ఫోన్ విలువ 6400, మరియు 6000 నగదు, తన వెంట తీసుకెళ్లిన వైట్ క్యారీ బ్యాగ్, నేరము చేసే సమయంలో వేసుకున్న ప్యాంటు, షర్ట్, టీ షర్ట్, షైన్ బైక్ AP25 AA% 0552, మరియు హుండీ పగుల కొట్టడానికి ఉపయోగించిన రాయి సేకరించడం జరిగింది.

ఈ రోజు 19.08.2024 రిమాండ్ కి పంపటం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎస్పి డా.జానకి షర్మిల భద్రత పరమైన లోపాల మీద మాట్లాడుతూ.

దేవస్థానంలో భద్రత పరమైన విషయంలో ఎటువంటి లోపాన్ని ఉపేక్షించవద్దని తెలిపారు,

ఇటీవల దేవస్థానం సందర్శించినప్పుడు చాలా లోపాలని పరిశీలించడం జరిగింది, .

...దేవస్థానం చుట్టూ చాల ప్రదేశాలలో సీసీటీవీ లు లేవు. CCTV లు అనుసంసందానిస్తూ video wall ఉండాలి.

... అన్ని సీసీటీవీలు కంట్రోల్ రూం లో అనుసంధానం అయ్యి ఒకదగ్గరనుండే చూసే విధంగా లేవు. కంట్రోల్ రూమ్ లో కూడా ఒక్క వ్యక్తీ మాత్రమే ఉన్నారు, .

... దేవస్థానం లోకి భక్తులు వచ్చే దారి కాకుండా చాలా ఖాళీ స్థలం ఎటువంటి కంచే లేకుండా ఉంది , అక్కడనుండి ఎవరైనా తేలికగా లోపలికి రావచ్చు. చుట్టూ గ్రిల్స్ పటిష్టం చేయాల్సి ఉంది.

...పైన తెలిపినవాణ్ణి సమకూర్చాలని మరియు కంట్రోల్ రూం లో 24 గంటలు నిఘా ఉండేలా మనవ వనరల్ని సమకూర్చుకోవాలని దేవస్థాన ఈఓ కు తెల్పటం జరిగింది .

ఈ కేసుని చేదించటంలో ప్రత్యేక చొరవ తీసుకున్న బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్. ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్ఐ గణేష్, కానిస్టేబుల్ మోహన్ సింగ్ లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసించారు.

# మాజీ జూనియర్ ఆర్టిస్ట్ అనురాధ హత్య

- **పరారీలో భర్త శివరామయ్య**
- **హత్య కేసు నమోదు చేసిన పోలీసులు**
- **కేసు వివరాలను వెల్లడించిన షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో :** చిత్ర పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసిన 36 సంవత్సరాల మహిళను అతని భర్త గొంతు నులిమి చంపాడన్నారు షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్.హత్యకు సంబందించిన వివరాలను మీడియాకు విడుదల చేశారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం,,,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీకి చెందిన మద్దూరి అనురాధ (36)శివరామయ్య దంపతులు మల్లికార్జున కాలనీలో నివాసం ఉంటున్నారు..దంపతులు తరచుగా గొడవపడేవారని వివరించారు.చిత్ర పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసిన అనురాధ పై భర్త శివరామయ్య అనేక అనుమానాలు వ్యక్తం చేసేవాడని ఈ విషయంలో అనేక గొడవలు జరిగేవని కూతురు నందిని ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నట్టు తెలిపారు.సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కూతురు నందిని కి ఫోన్ వెళ్ళిందని తల్లి అనురాధ ఆత్మహత్య చేసుకున్నట్టు తండ్రి ఫోన్ చేశాడని, బంధువులు అందరూ వచ్చి చూసే వరకు తన తండ్రి శివరామయ్య లేదని పేర్కొన్నారు. ఫ్యానుకు చీర కట్టి ఉందని శవం మాత్రం బెడ్ రూమ్ లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.అయితే అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఆమె మృతదేహాన్ని పరిశీలించగా గొంతు నిలిమి చంపిన ఆనవాళు కనిపించాయని పేర్కొన్నారు.దీనికి తన తండ్రి శివరామయ్య కారణమని తన తల్లిని హత్య చేసినట్టు కూతురు నందిని పోలీసులకు ఫిర్యాదు చేయగా, దీనిపై హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు సిఐ విజయకుమార్ తెలిపారు. నిందితున్ని గాలించేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్టు సీఐ తెలిపారు...

# కేటీఆర్ కి రాఖీ కట్టి,మంగళ హారతి ఇచ్చి దీవించిన గండ్ర జ్యోతి...

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** హైదరాబాద్ లోని బిఆర్ఎస్ భవన్ నందు ఏర్పాటు చేసిన రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్ని మాజీ మంత్రివర్యులు, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కి రాఖీ కట్టి,మంగళ హారతి ఇచ్చి,దీవించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు మాజీ మంత్రి,ఏమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ,మాజీ ఎంపీ మాలోత్ కవిత మరియు సోదరీమణులు...



# బాల సదన్ చిన్నారులకు పోలీస్ శాఖ సహకారం ఎల్లపుడూ ఉంటాయి

**-జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** రాఖీ పండుగ సందర్భంగా సోమవారం బాల సదనం చిన్నారులు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కి రాఖీ కట్టి, చిన్నారులు తాము స్వయంగ తయ్యారు చేసినా క్రాఫ్ట్ వర్క్ డిజైన్ లను అందజేసి ఎస్పీ ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్నారులు చూపించిన ప్రేమ మరియు ఆప్యాయత, ఏలాంటి కల్మషం లేని వారి చిరునవ్వులు తమకు ఎంతో ఆనందం కలిగిస్తాయని, వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం తమకు సంతోషంగా ఉందని అన్నారు.జిల్లా లో ఆదరణ పొందనీ చిన్నారులను ప్రతి సంవత్సరం స్మైల్, మస్కాన్ ఆపరేషన్స్ చెప్పట్టి గుర్తించి చేరదియ్యడం జరుగుతుందని, బాల సదనం లో చదువుతున్న చిన్నారులకు పోలీస్ శాఖ తరుపున సహయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని, చిన్నారులు కూడా శ్రద్ధ తో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేసి చిన్నారుల విద్య వివరాలు, వారి ఆక్టివ్ స్వభావాలు, సెమీ ఆర్ఫన్ చిన్నారుల కుటుంబాల పరిస్థితులను బాల సదనం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, డీసీపీఓ నరసింహ, సూపరిండెంట్ సుధారాణి, బాల సదనం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో ఘనంగా తీజ్ పండుగ

**-ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది**

**- 9 రోజులు ఉప్పు కారం లేని భోజనం తినాలి**

**- శ్రావణ మాసంలో గుండెపుడి తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు**





**అక్షర విజేత మరిపెడ:-** ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో కఠోర నియమాలు, డప్పుల మోతలు, కేరింతలు, ఆటపాటలు, నృత్యాలు, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధాలు, బావామరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి. తొమ్మిది రోజుల పాటు వేడుకలు జరుగుతాయి, ఈ పండుగ 'బతుకమ్మ'ను పోలి ఉంటుంది. గోధుమ మొక్కలను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఉత్సవాలను పెళ్లి కాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వీరికి తండా పెద్దలు, సోదరులు సహకరిస్తారు. వర్షాకాలం ఎర్రని ఆరుద్ర పురుగు వచ్చే సమయానికి పండుగ జరుపుతారు. గోధుమ మొలకలను 'తీజ్' గా పిలుస్తారు. బతుకమ్మను పూలతో అలంకరించినట్లే గోధుమలను నానబెట్టి తీజ్ మొలకలను పూజించడం ఆనవాయితీ.తొమ్మిది రోజుల పాటు

వరి నాట్లు వేయడం పూర్తి కాగానే తండా పెద్ద అనుమతి తీసుకొని ఆడపిల్లలు పండుగకు సన్నాహాలు చేసుకుంటారు. ఇంటింటికీ వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్లి గోధుమలు, శనగలు, ఇతర సామగ్రి తెచ్చుకుంటారు. గోధుమలను నానబెట్టడానికి దుస్సేరు తీగలతో బుట్టలను అల్లుతారు. పుట్ట మట్టిని తెచ్చి అందులో మేక ఎరువు కలుపుతారు. మెదట తండా నాయకుడి చేత ఎరువు కలిపి మట్టిని పోయించి గోధుమలను చల్లిస్తారు. తండాలో పాడి పంటలు పచ్చగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సీత్లా మేరమా మాతతో పాటు, తిరుపతి బాలాజీ, హాథీరాం బాలాజీ, వేములవాడ రాజన్న, తుల్జా భవానీని కొలుస్తారు. తండాలను ఒక్కొక్క దేవత ఒక్కొక్క రకంగా కాపాడుతుందని నమ్ముతారు.

తొమ్మిది రోజులు బుట్టలో నీళ్లు పోస్తారు. గోధుమలను నానబెట్టాక రేగు ముళ్లు గుచ్చుతారు. ఈ సమయంలో వరసకు బావ అయ్యేవారు వాటిని కదిలిస్తారు. అయినా ఆడపిల్లలు సహనంతో ఉంటారు. గోధుమలు మంచిగా మొలకెత్తితే పంటలు బాగా పండుతాయని తండా పెద్దలు భావిస్తారు. ఏడో రోజు 'ఢమోళి' జరుపుతారు. చుర్మోను (రొట్టెలను బెల్లంతో కలిపి చేసే ముద్ద) మేరామా భవానికి సమర్పిస్తారు. జంతువులను బలి ఇస్తారు. దీన్నే 'అకాడో' అంటారు. బలి ఇచ్చిన మేక మాంసాన్ని ప్రతి ఇంటికి పంపిస్తారు. తీజ్ వద్ద ఆటపాటలతో ఆనందంగా గడుపుతారు.

ఈ తీజ్ పండుగ కఠిన

ఎనిమిదో రోజున మట్టితో చేసిన ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను పూజించి వాటికి పెళ్లి చేస్తారు. తమను డోక్రీలుగా ఊహించుకొని, పెళ్లి అయితే పుట్టిల్లు వదిలివెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. సోదరులు ఓదార్చుతారు. తొమ్మిదో రోజున తీజ్ నిమర్జనానికి బంధుమిత్రులను ఆహ్వానించి వేడుకలు జరుపుతారు. తండా నాయక్ బుట్టలను ఆడపిల్లలకు అందిస్తారు. అన్నదమ్ములు బుట్టనెత్తుకున్న ఆడపిల్లల ఆశీర్వాదం తీసుకుంటారు. (ఇది రాఖీ పండుగను పోలి ఉంటుంది). తరువాత నిమజ్జనానికి బయలుదేరుతారు. ఇది అద్భుత సన్నివేశం.

ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్‌ను ప్రభుత్వం అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు ఈ తీజ్ పండగ కార్యక్రమంలో తండ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తండా గ్రామ పెద్దలు పెద్దపులి శ్రీను మాజీ ఎంపిటిసి వీరన్న పెద్దపులి వెంకన్న సోమన్న వెంకన్న నరేష్ నాగరాజు యూత్ నాయకులు పెద్దపులి కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా పిడపర్తి పిచ్చిరెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటు

**ఎంపీ తో కలసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు**



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి** ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం,
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిడపర్తి పిచ్చిరెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వ్యాఖ్యానించారు.రెడ్డిగూడెం మండలం నరుకుళ్ళపాడు పంచాయతీ ఓబులాపురం గ్రామానికి చెందిన పిచ్చిరెడ్డి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలసి ఓబులాపురంలోని వారి నివాసానికి విచ్చేసి పిచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రెడ్డిగూడెం మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఆయన విస్తృతంగా సేవలు అందించారని పేర్కొన్నారు. పిచ్చిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన ఆకస్మిక మృతి వార్త తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**-మండల యూటీఎఫ్ మహిళా అధ్యక్షురాలు రమా జానకి డిమాండ్**

**ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరసన ర్యాలీ**






**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్దుకూరు మరియు యర్నగూడెం ల నందు కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగినటువంటి అత్యాచార, హత్య సంఘటన పై మండలంలోని ఉపాధ్యాయులు అంతా భోజన విరామ సమయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, కొవ్వొత్తులతో నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ మహిళా అధ్యక్షురాలు రమాజానికి మాట్లాడుతూ మహిళలపై ఇలా అత్యాచారం చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి దోషులు ఎంతటి వారైనా, ఎంతటి రాజకీయ అండ ఉన్నా, ఎంతటి శ్రీమంతుడు పిల్లలు ఉన్నా సరే కఠినంగా శిక్షించి మరలా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడాలంటే భయపడే విధంగా కఠిన చర్యలు ఉండాలని, త్వరగా న్యాయం చేయాలని కోరారు.మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బర్ణికల నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలపై లైంగిక దాడులకు సంబంధించి ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ వేధింపులు ఆగడం లేదని ఇంకా కఠినమైన శిక్షలు ఉండేలాగా తప్పుడు ఆలోచనలు వస్తేనే భయపడేటువంటి చట్టాలు రావాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఓరుగంటి శివ నాగ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మహిళలపై ఇలాంటి దాడులు జరగకుండా చిన్న స్థాయి నుంచి ప్రతి విద్యార్థిలోనూ మహిళలపై గౌరవం పెరిగేటువంటి విధంగాను, ప్రతీ మహిళలోనూ ఒక అమ్మను, చెల్లిని చూసే విధంగా మంచి నడవడికతో కూడిన సమాజాన్ని తయారు చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మత్తు పదార్థాలు భారతదేశం నుండి ఎప్పుడు నిర్మూలించబడతాయో అప్పుడు ప్రజలంతా ఉత్తమ పౌరులుగా ఉండి ఇలాంటి అగాయిత్యాలు పాల్పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు ఎంఎస్ మహాలక్ష్మి, ఏ నరసమ్మ, కేపీ బిందు, వి ఉదయ్ కుమార్, విపిపి శాస్త్రి, చాపల శ్రీనివాస్, మరి అబ్బులు, సురేష్ బాబు, పెట్టా రవి, సాయి శంకరుడు, తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగ జర్నలిస్టుల ప్రథమ మహాసభను విజయవంతం చేయండి.

**-మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటపాగా హుస్సేన్.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** ఈనెల 21న మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటపాగా హుస్సేన్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పైన చర్చించడం జరుగుతుందని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యవంటి హెల్త్ కార్డుల గురించి తదితర అంశాల పైన సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# పిట్లం మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్



**అక్షర విజేత పిట్లం.** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఆడపడుచు లు అన్నదమ్ములకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించుకున్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు అన్న చెల్లెల అనుబంధానికి ప్రతికే రక్షాబంధన్ అని అన్నారు.

# సైబర్ నేరస్తుడిని గుర్తించి అప్రమత్తమైన తాండూరు వ్యాపారి సత్యనారాయణ రాటి








**అక్షర విజేత, తాండూరు** తాండూరు పట్టణంలో మార్వాడి యువముంచ్ వారు ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమానికి తాండూరు పట్టణంలో శ్యామ్ మెడికల్ హాల్ నిర్వాహకుడైన సత్యనారాయణ రాటి హాజరై, సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించిన నేరాల గురించి పూర్తి అవగాహన పొంది ఉన్నాడు.

ఇదిలా ఉండగా ఈనెల 17వ తేదీ నాడు ఒక గుర్తు చేయని వ్యక్తి తన మొబైల్ నెంబర్ కి కాల్ చేసి తను పరిచయం ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకొని తన యొక్క గూగుల్ అకౌంట్ బ్లాక్ అయిందని,
తనకు ఒక వ్యక్తి నుంచి 25 వేల రూపాయలు రావాల్సి ఉందని,
అట్టి డబ్బులు సత్యనారాయణ రాటి అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయిస్తాను, ఆ తర్వాత ఆ డబ్బుని తన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయమని అడగడం జరిగింది. ఈ వ్యవహారం తేడాగా ఉందని గ్రహించిన సత్యనారాయణ రాటి అందుకు నిరాకరించారు.

అయినప్పటికీ అట్టి కాలర్ సత్యనారాయణని పదేపదే రిక్వెస్ట్ చేయడంతో ఎందుకైనా మంచిది అని జాగ్రత్త వహించి తన నెంబర్ కాకుండా తన వద్ద పనిచేసే జుబేర్ అనే వ్యక్తి నెంబర్ ఇవ్వడం జరిగింది.

ఐదు నిమిషాల వ్యవధిలోనే జుబేర్ మొబైల్ కి అట్టి అపరిచిత వ్యక్తి నుండి 25 వేల రూపాయలు ట్రాన్స్ఫర్ అయినట్టుగా ఒక రిసిప్ట్ ని వాట్సాప్ ద్వారా పంపడం జరిగింది.

అట్టి రిసిప్ట్ ని చూసిన వెంటనే అది ఫేక్ రిసిప్ట్ అని సైబర్ క్రైమ్ నేరగాళ్లు వేసిన వల అని గ్రహించి ఆ 25 వేల రూపాయల తన అకౌంట్లోకి రాలేదని గ్రహించి అట్టి కాలర్ నుంచి దూరంగా ఉండి సైబర్ క్రైమ్ నేరగాడి నుంచి తన డబ్బు పోకుండా కాపాడుకోగలిగాడు. ఇలాగే ప్రతి వ్యక్తి కూడా సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే అలాంటి నేరాల బారిన పడకుండా డబ్బుని కాపాడుకోవడం చాలా సులువు. తాండూరు సబ్ డివిజన్ పోలీస్ ద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి చేయునది ఏమనగా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండండి.
పోలీసు వారు నిర్వహించే అవేర్నెస్ కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున జయప్రదం చేసి ఇట్టి సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహనన
ప్రతి వ్యాపారస్తులు, ఉద్యోగస్తులకు, ప్రజలందరూ సైబర్ నెల గలపై అవాన కలిగి ఉండాలని తెలిపారు.

# కలకత్తా ట్రైని డాక్టర్ హత్య చేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలి

**అక్షర విజేత, గోపాలపురం :** కలకత్తా ట్రైని డాక్టర్ హత్య చేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని , ప్రభుత్వాలు డాక్టర్లకు మేలైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి , గోపాలపురం మండలం అక్షర విజేత, దేశవ్యాప్తంగా సంచలముగా సృష్టిస్తున్న నిషేధం.

ఘోరమైన ఘటన కలకత్తా ( ఎఫ్ ఎం ఆర్ ఆర్ జి కార్) మెడికల్ కాలేజీ, హాస్పిటల్లో ట్రైనింగ్ డాక్టర్ పై అత్యాచారం జరిగింది. హత్యకు పాల్పడ్డ నిందితులను తక్షణమే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని. గోపాలపురం మానవతా స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు కోరారు. వైద్యులు, పార్ట్స్ నర్సులు శాంతియుత నిరసన ర్యాలీ చేశారు. వైద్యులు చేస్తున్న నిరసనకు వారితో కలిసి నిరసన ర్యాలీ చేస్తూ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు నాయకులు ఎం సుందరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న హాస్పటల్లో లేడీ డాక్టర్లకు రెస్ట్ రూమ్ మేలైన సౌకర్యాలను కల్పించాలని కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బెస్ట్ రూములో ఏర్పాటు చేయాలని కోరారు.



హాస్పటల్లో అనారోగ్యం కారణంలో వెళ్లేవారు అంకితభావంతో సేవ చేస్తున్నారని వారికి న్యాయం చేసే వైద్యులకు న్యాయం చేసే వైద్యులకు న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్త పండు రత్నాజీ, ఎం సుందరం సి ఆర్ పి కొయ్య నాగరాజు, మానవతా స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది , అంగన్వాడి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# మూగ,చెవిటి పిల్లలకు సేవ చేయడం చాలా అదృష్టం ఉండాలి

**-ముఖ్యమంత్రి కి రాఖీ కట్టిన డాక్టర్ వీణ.**

**సేవలను కొనియాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** చిన్న పిల్లలు దేవుళ్ళతో సమానం,అలాంటి మూగ,చెవిటి పిల్లలకు సేవ చేయడం చాలా అదృష్టం ఉండాలని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.రాఖీ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం హైదరాబాద్ లో సర్జరీ ద్వారా మూగ,చెవిటి,పిల్లలకు మాటలు వచ్చేటట్లు సర్జరీ చేసిన పిల్లలతో మన ప్రియతమ ముఖ్యమంత్రి మాట్లాడం రక్షా బంధన్ శుభదినం సందర్భంగా మూగ చెవిటి పిల్లలకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక సర్జరీ ద్వారా నయం చేయడమే కాకుండా,24 బాషలలో మాట్లాడటం గొప్ప విషయమని అన్నారు.మైసూర్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ స్పీచ్ పైటలాజిసజిస్ట్ స్పెషల్ లో మెడికల్ కోర్స్ పూర్తి చేసి చేవి హాస్పిటల్ కోటిలో మాటలను రాని మూగ చెవిటీ పిల్లలకు 1000 మందికి ప్రతి క్లాస్ నుండి 10వ తరగతి వరకు ఉచితంగా హెల్ప్ సీఎం ఫండ్ ద్వారాసహాయం అందిస్తూ మూగ విద్యార్థులకు సమాజంలో నార్మల్ పిల్లలుగా మాట్లాడే విధంగా ప్రయత్నం చేస్తున్న షాద్ నగర్ నివాసి.డాక్టర్.కే .వీణా ను సిఎం.అభినందించారు.స్పీచ్ థెరపీ ద్వారా 15 సంవత్సరాలు తన సర్వీస్ కొనసాగిస్తున్నందుకు వారి తల్లిదండ్రులు షాద్ నగర్ నివాసులు దిడ్డి లతా గోపాల్ ఆశీస్సులు అందించారు.థాంక్యూ ఈరోజు రక్షాబంధన్ సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం క్యాంపస్ లో ముఖ్యమంత్రి ద్వారా ఆ విద్యార్థులకు డాక్టర్.వీణకు,సిబ్బందికి,అందరికి ఆశీస్సులు అందిస్తూ అభినందనలు తెలియజేయడం జరిగిందని మీడియాకు తెలిపారు...

# ఘనంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

**-ఎమ్మెల్సీ ఛైర్మన్ జెరిపేటి జైపాల్ తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**అక్షరవిజేత,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోని ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లోని హనుమాన్ టెంపుల్, గాంధీ బొమ్మ మరియు పలు బస్తీలలో బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తుల మధ్య కొనసాగిన ఈ ఊరేగింపులు కనుల పండువగా కొనసాగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ..బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నామని తెలియజేసారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్విడిసి గడ్డం రవి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, పాండు ముదిరాజ్, సురేష్, రేవంత్, హరీష్, ప్రణయ్, వెంకటేష్, రాకేష్, నవీన్, భరత్, సుశాంత్, మల్లేష్ నిర్వాహకులు, లింగంపల్లి విలేజ్ యూత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి 109 డివిజన్ సమస్యలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా : బాలింగ్ గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షరవిజేత : .** హఫీజ్ పేట్ 109 డివిజన్ లో గల అంబేద్కర్ నగర్ స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించిన బాలింగ్ గౌతమ్ గౌడ్ గత కొంత కాలంగా వర్షాల వల్ల స్మశాన వాటికలో పెద్ద ఎత్తున చెత్త మరియు గుంతలు గ ఏర్పడి , సందర్భాల్లో బట్టి ఎవరైనా అటు వైపు వెళ్ళలంటేనే ఇబ్బందికరంగా ఉంది అంటూ అంబేద్కనగర్ స్థానికులు గౌ బాలింగ్ గౌతమ్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళగా అయిన వెంటనే తమ సొంత ఖర్చులతో గత రెండు రోజులుగా అక్కడ అన్న ప్రాంతాన్ని ఒకే లెవెల్ గ జేసిపి సహాయం తో పేరుకపోయిన చెత్త అంత తొలగించి ప్రజా అవసరాలకి అనుగుణంగా మార్పులు చేయండం జరిగింది ఇదే విషయం ఏ కాక తమ ప్రాంతం లో



నెలకొన్న ఎలాంటి సమస్య అయిన తమ దృష్టికి తీసుకు రావాలని అట్టి సమస్యలకి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని చెప్పారు

# హయత్ నగర్ లో ఘనంగా ఫుడ్ బాక్స్ ప్రారంభోత్సవం

**-ముఖ్య అతిథి గా పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి**



**అక్షర విజేత /ఎల్బీ. నగర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యానగర్ కాలనీ ప్రధాన రహదారి ఆనుకోని నూతనంగా ఏర్పాటు చేసినా ఫుడ్ బాక్స్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి,కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులకు అందుబాటులో ఉండే విధంగా ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని , పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుతూ, కస్టమర్లకు మంచి రుచికరమైన టిఫిన్స్ అందించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**అక్షర విజేత,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన పెబ్బేరు పట్టణంలోని ప్రధాన కూడల్లలో ప్రజలు షాపింగ్ నిమిత్తం,గ్రామాల రాకపోకలు ఉండటంతో ప్రజలతో రద్దీగా కనపడింది.మిఠాయి మరియు బట్టల దుకాణాలలో మరింత జనసంచారం కనపడింది .తెలుగింటి ఆడపడుచులు తల్లిగారింటి ప్రయణంతో ఇంటి అనుబంధాన్ని మరింత దగ్గరవ్వడానికి ఈ పండుగ ఎంతో దోహదం చేస్తుందని



మహిళా మణులు సంతోష వ్యక్తం చేశారు.ఈ పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు ఇంటి ఆడపడుచులతో కళ కళ లాడింది.

# రుణమాఫీ సమస్యలకు ప్రత్యేక అధికారి



**అక్షర విజేత,పెబ్బేరు:** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ మూడు దఫాలుగా చేపట్టడం జరిగింది.అట్టి రుణమాఫీ ప్రక్రియలో కొంత మంది రైతులకు రుణమాఫీ కాకా వారి అకౌంట్ లలో డబ్బులు జమ కాలేదు. అలాంటి రైతుల సమస్యలపై వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ పెబ్బేరు మండలానికి వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న చంద్రమౌళిని నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.పెబ్బేరు మండలానికి కేటాయించిన మండల వ్యవసాయ ప్రత్యేక అధికారి కార్యాలయ పనిదినాలలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదుగంటల ముప్పై నిమిషాల వరకు రైతులకు అందుబాటులో ఉండి,రుణ మాఫీకానీ రైతుల సమస్యలకు వారి నుండి ఫిర్యాదులను స్వీకరిస్తామని,అదే రోజు సాయంత్రానికి రిపోర్ట్ ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పంపడం జరుగుతుందని వారు తెలిపారు.

# అన్న చెల్లెళ్ళ ప్రేమకు ప్రతిరూపం రాఖీ పౌర్ణమి

### -నియోజకవర్గం లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**అక్షర విజేత, తాండూరు** సోమవారం తాండూర్ నియోజకవర్గం లో రాఖీ పౌర్ణమి అనగానే గుర్తుకు అన్నాచెల్లెళ్లకు గుర్తుకు వచ్చేది ఒకరికొకరు" రక్ష " మరియు " బంధన్ " అనే రెండు పదాలతో రూపొందించబడింది. సంస్కృత పరిభాష ప్రకారం, సందర్భం అంటే "రక్షణ యొక్క టై లేదా ముడి", ఇక్కడ "రక్ష" అనేది రక్షణను సూచిస్తుంది మరియు "బంధన్" అనేది కట్టే క్రియను సూచిస్తుంది. కలిసి, ఈ పండుగ సోదర సోదరీమణుల అనుబంధం యొక్క శాశ్వతమైన ప్రేమను సూచిస్తుంది.
ప్రేమానురాగాలకు ప్రతికే ఈ రాఖీ పండుగ,ఇది ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు సోదరి తమ సోదరులు కు ప్రేమతో అన్న లేదా తమ్ముడుడూ మీరే నాకు రక్ష అంటూ కట్టే రక్షాబంధన్ ని రాఖీ అని సంబోధిస్తారు, అమ్మలు లో 'అ' నాన్నలో 'న్నా' ను ఒక పదం గా చేర్చి నాన్న తర్వాత నాన్న అంతటి స్థానాన్ని అన్నయ్యకు కల్పించి, అమ్మలాగా ఆదరించాలని, నాన్న లాగా కాసి కాపాడాలని తన సోదరుడిని కోరుతూ చెల్లెలు అన్నయ్యకు కట్టే రక్షాబంధన్ రాఖి, ఈ సందర్భంగా సోదరులకు రాఖీని కట్టిన తరువాత ఆ సోదరి హారతి ఇచ్చి నువ్వు జీవితకాలం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో గడపాలని కోరుకుంటుంది, అలాగే



సోదరుడు తన సోదరికి తనకు చేతనైన విధంగా తన సోదరికి జీవితకాలం రక్షణగా ఉంటానని, జీవితకాలం సౌభాగ్యంతో ఉండాలని ఆశిస్తూ చిరు కానుకలను అందజేస్తాడు, ఈ పండుగను హిందూ సాంప్రదాయం ప్రకారం దేశం మొత్తం జరుపుకునె ప్రదాన పండుగలలో ఇదొకటి గా చెప్పుకోవచ్చు సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర సోదరీమణులు తమ ప్రేమానురాగాలను తెలియజేస్తూ పండగ చేసుకున్నారు.

# ఎఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

**అక్షర విజేతవాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిదిలో గల కృష్ణాపురం గ్రామాన్ని ఏటూరునాగారం ఎఎస్పి శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది.గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎఎస్పి మాట్లాడుతూ అనుమానిత,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, యువకులు గంజాయికి బానిస కావద్దని, నిషేధిత గుడుంబా ఎవరు తయారు చేయకూడదని,ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూగురు వెంకటాపురం సిఐ బండారి కుమార్,వాజేడు సిఆర్పిఎఫ్



బెటాలియన్ సి 39 కమెండర్ సతీష్,పేరూరు ఎస్ఐ కృష్ణప్రసాద్,వాజేడు ఎస్ఐ హరీష్, సివిల్,టిజిఎస్పి, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ముంపుకు గురికాకుండా చర్యలు చేపడతాం

### -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, దేవరపల్లి** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం సాయంత్రం పర్యటించారు ఈ సందర్భంగా గ్రామంలో భారీ వర్షాలకు గ్రామం లోకి వర్షపు నీరు రావడంతో ముంపుకు గురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. అదేవిధంగా తాడిపూడి కాలవ గట్టు లో పొలాలకు





వెళ్లేందుకు వీలుగా లేదని దీనివల్ల రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న కాలువ భారీ వర్షాలకు స్కూలు లోపలకి వర్షపు నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రధాన ఉపాధ్యాయుడు. పేరం రవీంద్రనాథ్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజుకు తెలియజేశారు. సమస్యను పరిష్కారం చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏ అనిల్, తెలుగుదేశం పార్టీ నాయకులు గన్ని మనీ హరికృష్ణ, గ్రామ సర్పంచ్ కే బొల్లారావు, అధికారులు, దేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# దేవరపల్లి లో ఎమ్మెల్యే మద్దిపాటి పర్యటన.

**అక్షర విజేత, దేవరపల్లి.** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం సాయంత్రం పర్యటించారు గ్రామంలో భారీ వర్షాలకు వాగులు పొంగి ముంపుకు గురవుతున్నాయని స్థానిక తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతంలో పర్యటించి భారీ వర్షాలకు ముంపుకు గురికాకుండా ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈయన వెంట తెలుగుదేశం నాయకులు గన్నిమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి రాంబాబు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, తదితర దేశం నాయకులు ఆయన వెంట ఉన్నారు





# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



**అక్షరవిజేత , దేవరకొండ** ఆడపిల్లలను, పుట్టనిద్దాం, ఎదగనిద్దాం చదవనిద్దాం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి విద్యార్థుల అండ ఎస్ఎఫ్ఐ జెండా అనే నినాదంతో విద్యార్థినీలతో రాఖీ పౌర్ణమి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,జొన్నలగడ్డ చరణ్, రామావత్ అఖిల్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ కానీ రైతులు మండలాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించాలి

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రుణమాఫీ కానీ రైతులు మండలాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఇప్పటివరకు రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ వర్తించడం జరిగిందని, వివిధ కారణాలవల్ల అర్హులైన లబ్ధిదారులు రుణమాఫీ కానీ ఎడల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించి తమ సమస్యను తెలుసుకోవాల్సిందిగా తెలిపారు. ఏవేనీ సాంకేతిక కారణాల వల్ల తప్పులు దొరినట్లయితే సరి చూసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.



# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలి.

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి** వనపర్తి జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సేల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్ లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతోపాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు.

ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జ్వరం తో వచ్చే ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి డయగ్నోస్టిక్ కొరకు ఎలిజా సెంటర్ కు పంపించాలని సూచించారు.

కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్ ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు.

నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కలిగిన నూతన ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, డయజ్ఞస్టిక్ సెంటర్లకు జిల్లా కమిటీ ద్వారా ఆమోదముల
కొత్తగా ఆసుపత్రులు, డయజ్ఞస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు , పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది.
దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించింది.
జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పి హెచ్.సి ల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బైటిగేరి నాగరాజు మృతి చాలా బాధకారం

-నివాళులు అర్పించిన మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు కుమారులు సతీష్ నాయుడు గారు



అక్షర విజేత కౌతలం:- నిన్నటి రోజున వాల్మీకి కూలబంధువులు అయినటువంటి బైటిగేరి నాగరాజు గారు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న స్థానిక యువ నాయకులు సతీష్ నాయుడు గారు కౌతాళం గ్రామానికి వెళ్లి ప్రధివ దేహనికి నివాళులు అర్పిస్తూ, మృతి పట్ల శాంతిని చేకూరాలని ఆశిస్తూ,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,తగిన ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు ముకన్న,గిరి, కాకం రామాంజినేయులు,గురు, గొట్టయ్య,చిరు,అమ్ము వలీ,నభీ,బద్రి,శ్రీరామ్, లింగేశ్, కృష్ణ షేక్ మొదలగు కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పిడుగు పడి ఒకరు మృతి



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి గట్టు మండలానికి ఆరగిద్దం గ్రామానికి చెందిన బోయ నల్లారెడ్డి ( 32 )సంవత్సరాలు పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. బోయ నల్లారెడ్డి గ్రామ సమీపంలోని తన వ్యవసాయ పొలంలో పారపెడుతుండగా సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో అదే సందర్భంలో పిడుగు పడడంతో బోయ నల్లారెడ్డి మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

### పిడుగు పడి ఒకరుకి తీవ్రంగా గాయలు

మరొక సంఘటనలో గద్వాల మండల పరిధిలోని కుర్వపల్లి గ్రామంలో పిడుగు పడి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా మధ్యాహ్నం అకస్మాత్తుగా వచ్చిన ఉరుముల శబ్దానికి సమీపంలోని జమ్మిచెట్టు కింద నిల్చున్నారు. ఈ క్రమంలో పిడుగుపాటుకు ఆనంద్ (30) అనే వ్యక్తి వీపు తీవ్రంగా కాలిపోగా అతని కుమారుడు పిడుగు దాటికి సొమ్మసిల్లి పడిపోయాడు. భార్యకు ప్రాణాపాయం తప్పింది. గ్రామస్తులు హుటాహుటిన గద్వాలకు తరలించగా హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు తరలించారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రాఖీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెలు ప్రేమతో తమ సోదరులకు రాఖీ కట్టడమే ఈ పండుగ యొక్క ప్రత్యేకత. ఈ యొక్క పండుగ అన్నా చెల్లెలు,అక్క తమ్ముళ్ల బంధం విలువ తెలియజేస్తుంది. ఈ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు వస్తుంది. ఈ రోజున సోదరిమణులు పూజలు చేసి వారి సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు ఆరోగ్యంగా ఉండాలని, జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని ప్రార్థిస్తారు. సోదరులు తమ సోదరీమణులను ఎల్లవేళల రక్షిస్తారని, ప్రేమిస్తారని, సహాయం చేస్తారని సోదరీమణులు భావిస్తారు. బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామస్తులు నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎరిగేరి గ్రామంలో శ్రావణ మాసశుభ,సందర్భంగా ఉరుకుందకు వచ్చు భక్తులకు అల్పాహారం విందు ఏర్పాటు...



అక్షర విజేత కౌతలం:- మంత్రాలయం నియోజకవర్గం కౌతలం మండలం ఎరిగేరి గ్రామంలో శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా, మూడవ సోమవారం రోజు ఉదయం హై స్కూల్ లక్ష్మమ్మ గుడి దగ్గర, ఉప్పరి రామాంజనేయులు ఆధ్వర్యంలో, అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది . శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనార్థం వచ్చు,పోవు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. దాదాపు 1000 మంది భక్తులకు గాను అల్పాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఉప్పరి రామాంజనేయులు, ఉప్పరి అల్లప్ప, అల్లయ్య, గొల్ల రమేష్, యువకులు, తదితరులు పాల్గొని, భక్తులకు అల్పాహారం వడ్డించారు.

# పంచాయతీ ఆఫీస్ లో అధికారులు ఉన్న విధులు శూన్యం

## కౌతాళం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉలిగయ్య అధ్యక్షతన



అక్షర విజేత కౌతాళం:- కౌతాళం మండలం కౌతాళం మేజర్ పంచాయతీ నందు పంచాయతీ కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులు ఎందుకు రావడం లేదు అధికారుల నిర్లక్ష్యమా లేక రాజకీయ నాయకుల ఇబ్బందుల వలన గత మూడు సంవత్సరాలు కావస్తున్న పంచాయతీ సెక్రెటరీ రెగ్యులర్ గా లేదు అలాగే బిల్ కలెక్టర్ కూడా ఇప్పటివరకు అసలే లేదు జూనియర్ అసిస్టెంట్ ఉన్నా లేనట్లే గ్రామంలో ఎందుకు ఈ పరిస్థితి అందుకని ఎన్డీఏ కూటమి తరపున తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ మా పంచాయతీ నందు ఏ ఉద్యోగి విధులు సరిగా నిర్వహించట్లేదు సెక్రెటరీ ఆయనను ఏమన్నా పనులు అడగగా అది పంచాయతీ సర్పంచి గారికి నుండి వివరణ ఇవ్వడం జరుగుతుంది ఇక్కడ అంతా పంచాయతీ సర్పంచ్ కనుసైగల్లోనే జరుగుతుంది ఎవరైనా ఏమైనా అడగగా ఇక్కడ అంతా మా ప్రభుత్వమే నడుస్తుందని నేను చెప్పిందే వినాలని ఇక్కడ రూల్స్ వర్తించవు కావున విధులకు రావట్లేదు ఇంటి గుత్తలు గాని బిల్లులు గాని కటించుకోవడం ఆఫీస్ వాళ్లు లో సంబంధం లేని వాళ్ళు విషయం గురించి డివిజనల్ అధికారి డి ఎల్ పి ఓ గారికి తెలిసిన తెలియనట్టు వ్యవహరిస్తున్నారు ఇప్పటివరకు ఇల్లు మరియు కులాయి బిల్లులు 30 లక్షల వరకు బకాయిలు పడ్డాయి ఈ అధికారులు నిర్లక్ష్యం కాదా జిల్లా అధికారులు ఎప్పుడైనా స్పందించారా పంచాయతీ సెక్రెటరీ పై ఎప్పుడైనా నోటీసులు ఇచ్చారా కౌతాళం గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఉన్నట్టా లేనట్లా ఇలా మూడు సంవత్సరాలు నుంచి జరుగుతున్న ఎంత మంది కంప్లైంట్ ఇచ్చిన దీని గురించి చర్య తీసుకున్న పాపం పోలేదు ఇప్పటికైనా స్పందించి పూర్తి సిబ్బంది ఉంచవలసిందిగా పంచాయతీ సర్పంచ్ ఆధిపత్యం తగ్గించవలసిందిగా తెలియజేస్తున్నాం లేనియెడల ధర్నాలు కన్నా సిద్ధమని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమానికి తెలుగు యువత నాయకులు గొట్టయ్య. పి వలి బాషా లింగేష్ శ్రీరామ్, నాగరాజు, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు

# కౌతాళం మండలంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి : సీపీఎం డిమాండ్



అక్షర విజేత కౌతలం :- కౌతాళం మండలం 33 గ్రామాలు కలిగిన పెద్ద మండలం అయినా నాలుగైదు సంవత్సరాల నుంచి ఒక్క ఆధార్ సెంటర్ కూడా మండలంలో లేదని కొత్తగా అన్ని సచివాలయంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ గా ఈరోజు తహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మాట్లాడుతూ మండలంలో ఆధార్ సెంటర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు, చిన్నపిల్లలు, ప్రజలు ఇతర ప్రాంతాలకు పోయి రోజుల తరబడి తిరిగి ఆధార్ కార్డుల కోసం వేలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ,అధికారులు జోక్యం చేసుకొని మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అన్ని సచివాలయంలో ఆదర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు మెమోరాండం అందించిన నాయకులు బి ఈరన్న,ఉలిగయ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



అక్షర విజేత రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధారి మైసమ్మ గుడి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదుకు పెండ్లికి తన బంధుమిత్రులతో కలిసి మేకల చంద్రశేఖర్. 40 సం.లు ఇతను ఆడ గ్రామం,ఆసిఫాబాద్ మండలం, కి చెందిన వ్యక్తిగా భావించారు. సోమవారం రోజున ఉదయం తన కారులో స్నేహితులతో కలిసి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ దగ్గర్లో ఉన్న బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ గుడి దగ్గర రోడ్డుపై కట్టెల లోడు తో ఎటువంటి ఇండికేటర్స్ వేయకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా,చీకటిలో రోడ్డుపై లారీని నిలిపి ఉంచడం వలన తెల్లవారుజామున 05.10 ని.లకు ఆగి ఉన్న లారీని ఢీకొనడం వలన కారు నడుపుతున్న మేకల చంద్రశేఖర్ కు తలకు, చాతిలో బలమైన గాయాలు కావడం వలన కారులో ఉన్నటువంటి తన స్నేహితులు 108 ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లేసరికి చనిపోయినాడు. మృతుని భార్య మేకల వనజ. ఎక్స్ ఎంపీటీసీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ ఎస్సై జి. రాజశేఖర్ కేసు దర్యాప్తు చేయుచున్నారు.

# లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం, మహిళా శక్తి క్యాంటీన్ లపై రివ్యూ





అక్షర విజేత సిద్దిపేట సోమవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానికిషోర్, కమీషనర్ అండ్ డైరెక్టర్ గౌతమ్ అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు మరియు అన్ని మున్సిపాలిటీ కమీషనర్ లు, డీటీసిపీ డిపార్ట్మెంట్ ఉన్నతధికారులకు సెక్రెటరియట్ నుండి వీడియో కన్ఫరెన్స్ నిర్వహించారు.

ఇందులో ముఖ్యంగా లే అవుట్ రెగ్యులజేషన్ స్కీం అమలు,మెప్మా స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజి,జిల్లా హెడ్ క్వార్టర్ మరియు అన్ని మున్సిపాల్ 6ప్రదేశాలలో మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు అంశలపై రివ్యూ నిర్వహించడం జరిగినది.

అదేవిధంగా ప్రస్తుత స్వచ్ఛదనం -పచ్చధనం కార్యక్రమం, అన్ని మున్సిపాలిటీ లలో వీధి కుక్కల నియంత్రణ అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు కార్యక్రమము తదితర అంశలపై ప్రిన్సిపల్ సెక్రెటరీ దానికిశోర్ సంబంధిత అడిషనల్ కలెక్టర్ లకు తగు సూచనలు అందించడం జరిగింది.

ఇట్టి కార్యక్రంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిటిసిపీ అధికారి వందనం, మున్సిపాలిటీ కమీషనర్ ప్రేరణ పాండే, నర్సయ్య, రాజశేఖర్, రమేష్, నాగేందర్ మరియు మెప్మా పిడి హన్మంత రెడ్డి ఇంజనీర్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు

# రాఖీ పండుగ వేడుకల్లో అన్నా చెల్లెలు

అక్షర విజేత గోపాలపట్నం: అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు ల ప్రేమానురాగాలకు ప్రతికే ఈ రాఖీ పండుగ,ఇది ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు సోదరి తమ సోదరులు కు ప్రేమతో అన్న లేదా తమ్ముడుడూ మీరే నాకు రక్ష అంటూ కట్టే రక్షాబంధన్ ని రాఖీ అని సంబోధిస్తారు, అమ్మలు లో 'అ' నాన్నలో 'న్నా' ను ఒక పదం గా చేర్చి నాన్న తర్వాత నాన్న అంతటి స్థానాన్ని అన్నయ్యకు కల్పించి, అమ్మలాగా ఆదరించాలని, నాన్న లాగా కాసి కాపాడాలని తన సోదరుడిని కోరుతూ చెల్లెలు అన్నయ్యకు కట్టే రక్షాబంధన్ రాఖీ, ఈ సందర్భంగా సోదరులకు రాఖీని కట్టిన తరువాత ఆ సోదరి హారతి ఇచ్చి నువ్వు జీవితకాలం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో గడపాలని కోరుకుంటుంది, అలాగే సోదరుడు తన సోదరికి తనకు చేతనైన విధంగా తన సోదరికి జీవితకాలం రక్షణగా ఉంటానని, జీవితకాలం సౌభాగ్యంతో ఉండాలని ఆశిస్తూ చిరు కానుకలను అందజేస్తాడు, ఈ పండుగను హిందూ సాంప్రదాయం ప్రకారం దేశం మొత్తం జరుపుకునె ప్రదాన పండుగలలో



ఇదొకటి గా చెప్పుకోవచ్చు సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర సోదరీమణులు తమ ప్రేమానురాగాలను తెలియజేస్తూ పండగ చేసుకున్నారు.

# బ్యాంకు ఎదుట రైతుల నిరసన

అక్షర విజేత పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలాన్) గ్రామంలో బ్యాంకు ముందర సోమవారం రోజు ఉదయం 12 గంటల సమయంలో రాంపూర్ (కలాన్) గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రైతులు రుణాన్ని మాఫీ చేయాలని తమ నిరసనను తెలియజేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు యాదగిరి నరసింహస్వామి మీద ఒట్టేసిచెబుతున్నానని ఆగస్టులో రుణమాఫీ 2 లక్షల కంప్లేటుగా మాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు నువ్వు ఇచ్చిన హామీ ఏది అని రైతులు సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు పద్దవారికి రుణమాఫీ అవుతుందని కాని వారికి అసలే రావట్లేదని వారు వాపోయారు ఈ సందర్భంగా రైతు నాయకులు ముందటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇది కాళీ మాది ప్రభుత్వానికి నిరసన మాత్రమేనని త్వరలోనే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. నాయకులు. శ్రావణ్ రెడ్డి.



మాడ. గౌరారం మాజీ సర్పంచ్ అనసూయ శంకర్,రైతు ఎల్లయ్య, దుంపల చిన్న సాయిలు, మాడ సాయిలు, గైని నాగరాజు,బంగారం లక్ష్మణ్, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు

# జోన్ ఆపూస్ మా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర విజేత , గోపాలపురం మండలం విద్యార్థుల కు రాష్ట్ర ప్రభుత్వం నియమం అనుసరించి విద్యను అందించాలని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి వెనకాటి శివాజీ తెలిపారు. సోమవారం మండలంలో ఒక ప్రైవేట్ స్కూల్ శార్వాణిని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రాంగణంలో అపూష్ మా నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగింది. గోపాలపురం నియోజకవర్గం ఆన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల నూతన కార్యవర్గం ఎన్నిక అంబాటి శ్రీనివాసరావు అధ్యక్షులు శార్వాణి స్కూల్ గోపాలపురం నందు జరిగింది. జోన్ అధ్యక్షులుగా రాపాక ఫన్ కిషోర్, ప్రధాన కార్యదర్శిగా జి ఎస్ ఆర్ రెడ్డి, కోస అధికారిగా కె శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెనకటి శివాజీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రవిబాబు స్టేట్ ఈసీ మెంబర్ రవిచంద్ర ఆతుకూరి సుధీర్ కుమార్ గూడపాటి ఏడుకొండలు ఉషోదయ చల్లారావు గీతాంజలి రాజయ్య మోహన్ శ్రీ కృష్ణ బాబుజి గుదారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన గోపాలపురం గ్రామ నాయకులు



అక్షర విజేత / పెంట్లవెల్లి గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల గోపాల్ యాదవ్, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో కళావతిమ్మ కు 60000/ రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకుంటున్న నిరుపేదలకు సీఎంఆర్ చెక్కులను అందజేయడం చాలా సంతోషకరమని రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన,ప్రజా పాలన చేస్తుందని అన్నారు.సంక్షేమపథకాలు సక్రమంగా అందేలా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుకు ఆంజనేయులు, పబ్బా లోకం గౌడ్, ప్రభాకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, మేకల కృష్ణయ్య బోయ మహేష్ బోయ బాలయ్య భాస్కర్ వెంకటస్వామి గౌడ్,పాపిరెడ్డి కృష్ణయ్య రాముడు మేకల స్వాములు వేంకటేశ్వర రెడ్డి

# కన్నెత్తి చూడని అధికారులు

## -సీజనల్ వ్యాధుల భయం -గ్రామాల్లో అంధకారం

పెంట్లవెల్లి / అక్షర విజేత గోపాలపురం గ్రామంలో పాత గ్రామపంచాయతీ దగ్గర మురుగు ముందుకుపోక, రోడ్డెక్కుతోంది.ఇళ్ల ఎదుట దుర్వాసనతో అల్లాడుతున్నారు,దోమలు అధికమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ఇరుకు సందులు,వాటికితోడు రోడ్లు గుంతలు పడి పాదచారులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు,గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో స్థానిక ప్రజలకు కష్టాలు తప్పడం లేదు.వీధి దీపాలు పోతే కొత్తవి మార్చడం లేదు.అంతేగాకుండా చినుకు పడితే చాలు కోతలు కూడా అధికంగా ఉన్నాయని చెబుతున్నారు.ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు.కార్యదర్శులను ప్రశ్నిస్తే తమ చేతిలో ఏమీ లేదంటున్నారు,ప్రభుత్వం పంచాయతీల పాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించింది.రెండు,మూడు పంచాయితీలకు గెజిటెడ్ అధికారుల ను ప్రత్యేక అధికారిగా నియమించింది,మండల స్థాయిలో బిజీగా ఉంటూ గ్రామాల అభివృద్ధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక అధికారుల మార్క్ ఎక్కడా కనిపించడం లేదని వారు గ్రామాలకు వచ్చేది లేదు,అని వాపోయారు మురికి నీరు, వర్షం నీరు సిమెంటు రోడ్లపైనే నిలబడి ఉంటోంది. దీంతో బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా



మారుతోంది.సిమెంటు రోడ్లపై మురికినీరు నిలబడడం వలన అది కుంటలా మారి దోమలకు ఆవాస కేంద్రంగా మారుతోంది మురికినీరు నిలబడడం వలన పాచిపట్టి దానిపై నడిచే సందర్భంలో జారి కిందపడి గాయాలపాలవుతున్నారు.వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా వంటివి వ్యాపిస్తాయని ప్రజలు అందులో చెందుతున్నారు పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులు ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరారు

# శంకర్ పల్లి సీనియర్ జర్నలిస్ట్ నరసింహస్వామి మృతి

## - నిజాయితీకి పేరుగాంచిన సీనియర్ జర్నలిస్టు నరసింహస్వామి.

అక్షర విజేత, శంకర్ పల్లి శంకర్ పల్లి మున్సిపాలిటీకి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎం. నరసింహస్వామి (68) సోమవారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. నరసింహ స్వామి ఈనాడు దినపత్రికలో సుమారు 20 సంవత్సరాలుగా జర్నలిస్ట్ గా పనిచేశారు. ఆంధ్రప్రభ లో కూడా ఆయన రిపోర్టర్గా పనిచేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, శంకర్ పల్లి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించారు. కాగా సోదరుడు శంకర్ పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ నరసింహస్వామి అంత్రక్రియలు శంకరపల్లి లో మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని తెలిపారు. నిజాయితీకి, విజ్ఞతకు మరో పేరుగా పత్రికలలో పనిచేశారని ఆయన సన్నిహితులు, స్నేహితులు, బంధువులు తెలిపారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, సన్నిహితులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.




# గౌరారం లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

అక్షర విజేత పిట్లం రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలు పిట్లం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గ్రామంలో యువకులు పెద్దలు అందరూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని ఘనంగా పండుగ సంబరాన్ని నిర్వహించారు ఒకరికొకరు రాఖీ కట్టుకొని స్వీట్లు పంచిపెట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదమ్ముల ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనసూయ శంకర్, నాయకులు ఎస్ రాములు, ఎల్లయ్య, సత్తయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com